# సూర్య

సూర్య 19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 20 డిసెంబర్ 2025 | విజయవాడ


సంపుటి 19 | సంచిక 60

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య శుద్ధ పాడ్యమి పూర్తి, మూల రా.1.09, వర్జ్యం ఉ.7.37 నుంచి 9.22 వరకు తిరిగి రా.11.24 నుంచి 1.09 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.19 నుంచి 7.48 వరకు

## ఎక్స్‌లోనూ
# మోడీ మార్క్



6లో

- టాప్ 10 లైక్డ్ ట్వీట్లలో 8 ప్రధాని ఖాతావే!
- గత 30 రోజుల్లో భారత్‌లో అత్యధిక లైక్స్ సాధించిన మోడీ పోస్టులు
- మోస్ట్ లైక్డ్ ఫీచర్‌లో ఇతర రాజకీయ నేతలకు చోటు లేదు!

గత 30 రోజులుగా సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్‌లో ప్రధాని నరేంద్ర మోడీ పోస్టులు భారీ స్థాయిలో స్పందన పొందుతున్నాయి. భారత్‌లో అత్యధికంగా లైక్స్ వచ్చిన టాప్ 10 ట్వీట్లలో ఎనిమిది ట్వీట్లు ప్రధాని మోడీ ఖాతా నుంచే రావడం విశేషం. ఎక్స్ తాజాగా తీసుకొచ్చిన మోస్ట్ లైక్డ్ ఫీచర్ ప్రకారం, ఆ జాబితాలో మోడీ తప్ప మరే ఇతర రాజకీయ నేత పోస్టులు చోటు దక్కించుకోలేకపోయాయి.

## నియామకాల్లో
# పారదర్శకత ముఖ్యం

- ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై దృష్టి సారించాలి
- 2047 వికసిత్ భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకం
- టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలి
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

నియా మకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌప ది ముర్ము సూచిం చారు. శు క్రవారం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ల జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నియామకాల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని కమిషన్ చైర్మన్లకు స్పష్టం చేశారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత్ భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు.




2లో

## విపక్షాల నిరసనలతో లోక్‌సభ
# వాయిదా


- వీబీ జీ-రామ్-జీ బిల్లును ఆమోదించిన సభ
- సుదీర్ఘ చర్చ తర్వాత మూజువాణి ఓటుతో రాజ్యసభలో బిల్లు ఆమోదం
- రాజ్యసభ నుంచి విపక్షాలు వాకౌట్
- మహాత్మా గాంధీ ఫొటోలతో పార్లమెంటు బైట విపక్షాల నిరసన

కాలుష్యంపై చర్చించకుడానే లోక్ సభ నిరవధిక వాయిదా పడింది. నిన్న వీబీ జీ-రామ్-జీ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది.



ఇవాళ కూడా విపక్షాల నిరసనలు కొనసాగుతున్నాయి. వీబీ జీ-రామ్-జీ బిల్లును ఆమోదించడాన్ని నిరసిస్తూ పార్లమెంట్ ఆవరణలో మహాత్మా గాంధీ ఫొటోలతో విపక్షాల నిరసనకు దిగాయి. రాత్రంత సంవిధాన్ సదన్ ముందు తృణమూల్ ఎంపీలు నిరసనలు తెలిపారు.

వివరాలు-6లో



5లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

- 447 పాయింట్లు పెరిగి 84,929 వద్ద స్థిరపడిన సెన్సెక్స్
- 151 పాయింట్ల లాభంతో 25,966 వద్ద ముగిసిన నిఫ్టీ
- హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్లు, బలపడిన రూపాయి సానుకూల ప్రభావం

## గ్రీన్ కార్డ్ లాటరీ ప్రోగ్రామ్ సస్పెండ్

- అనూహ్య నిర్ణయం తీసుకున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- తుపాకీ కాల్పుల ఘటనల్లో అనుమానితులుగా ఉన్నవారికి గ్రీన్ కార్డ్
- వీరంతా లాటరీ ప్రోగ్రామ్ ద్వారానే అమెరికాకు వచ్చినట్లు గుర్తింపు



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# ఢిల్లీలో సీఎం బిజీబిజీ

- ఏపీకి సంబంధించిన పలు ప్రాజెక్టులు, సమస్యల పరిష్కారానికి వినతి,
- కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ పర్యటనలో కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రంలో నౌకాశ్రయాలు, నౌకా నిర్మాణం, జలరవాణా రంగాల అభివృద్ధికి కేంద్ర సహకారం ఎంతో కీలకమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సోనోవాల్‌తో జరిగిన సమావేశంలో దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్ అండ్ షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు అంశాన్ని ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన 3,488 ఎకరాల భూమి సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, టెక్నో ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ ఇప్పటికే సిద్ధమైందని వివరించారు.



2లో

## విదేశీ విద్యార్థుల పరిశోధనలకు
# కొత్త భవనాలు


- రాజమహేంద్రవరంలో ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో పలు భవనాలను ప్రారంభించిన మంత్రి లోకేష్
- మార్క్స్ ఆరిలియస్ ఆంటోనినస్ ప్రజెంటేషన్ పుస్తకం ఆవిష్కరణ

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రాజమహేంద్రవరంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో వివిధ విభాగాలకు సంబంధించి నూతనంగా నిర్మించిన పలు భవనాలను లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రాజమండ్రి ఆర్ట్స్ కాలేజ్ మెయిన్ గేట్ వద్ద కాలేజీ లోగోను ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా నిర్మించిన స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ బ్లాక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. హై-గ్లో ల్యాబ్ ఆన్ వీల్స్ సైన్స్ ప్రాజెక్ట్‌ను పరిశీలించారు. విద్యార్థులతో సంభాషించారు. అనంతరం ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్ ను ప్రారంభించారు.




2లో

## అంతా ఇంతే!




సర్వేలో ఉన్నట్టుగా ఓటింగ్‌లో ఉంటుందా సార్ !

## వృధా జలాలు వాడుకుంటే
# అభ్యంతరం ఎందుకు?

- పోలవరం-నల్లమల సాగర్‌కి అనుమతులు ఇవ్వాలి
- సహజ సూత్రాల ప్రకారం దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కి హక్కు ఉంటుంది
- ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

బంగాళాఖాతంలో కలిసిపోతున్న గోదావరి వృధా జలాలను దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ వాడుకుంటామంటే ఎవరికి ఏ అభ్యంతరం ఉండాల్సిన అవసరం లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ఆయన కేంద్ర జల్ శక్తి శాఖా మంత్రి సీ.ఆర్.పాటిల్‌తో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు, వివిధ ప్రాజెక్టులకు నిధుల విడుదలపై కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించి, పలు విజ్ఞప్తులు చేశారు.



2లో

## కూటమి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి



2లో

- ఎన్నికల హామీలను 18 నెలల్లోనే అమలు చేశాము
- రాజకీయాలకు అతీతంగా విద్యారంగంలో సంస్కరణలు
- అద్దంకి నియోజకవర్గంలో విద్యార్థులకు ఉచితంగా 5,542 సైకిళ్ల పంపిణీ
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

## పొట్టి శ్రీరాములు పేరిట జె.జె.ఎం
# వాటర్ గ్రిడ్ పథకం

- అమరజీవి జలధార అని నామకరణం
- ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 68 లక్షల కుటుంబాలకు తాగు నీరు సరఫరా
- నిడదవోలు నియోజక వర్గం పెరవలిలో పనులకు శంకుస్థాపన

తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని దీక్షబూని ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు 'అమరజీవి' పొట్టి శ్రీరాములు గారి పేరును ప్రతి ఒక్కరూ నిత్యం తలచుకొనేలా చేస్తోంది కూటమి ప్రభు త్వం. గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీటి సరఫరాకు ఉద్దేశించిన జె.జె.ఎం.వాటర్ గ్రిడ్ పథకానికి 'అమరజీవి జలధార' అని నామకరణం చేశారు. ప్రతి మనిషి జీవితంలో ఉరుకుల పరుగులన్నీ అన్నపానీయాల గురించే ఉంటాయి. నేను... నా కుటుంబం... వారికి మూడు పూటలా పట్టెడన్నం, స్వచ్ఛమైన నీరు అందించాలనే తపన ప్రతి మనిషికి ఉంటుంది.




2లో




# విదేశీ విద్యార్థుల పరిశోధనలకు కొత్త భవనాలు

**● రాజమహేంద్రవరంలో ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో పలు భవనాలను ప్రారంభించిన మంత్రి లోకేష్ ● మార్క్స్ ఆరిలియస్ ఆంటోనినస్ ప్రజెంటేషన్ పుస్తకం ఆవిష్కరణ**



రాజమహేంద్రవరం: విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రాజమహేంద్రవరంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో వివిధ విభాగాలకు సంబంధించి నూతనంగా నిర్మించిన పలు భవనాలను లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రాజమండ్రి ఆర్ట్స్ కాలేజ్ మెయిన్ గేట్ వద్ద కాలేజీ లోగోను ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా నిర్మించిన స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ బ్లాక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. హై-గ్లో ల్యాబ్ ఆన్ వీల్స్ సైన్స్ ప్రాజెక్ట్ ను పరిశీలించారు. విద్యార్థులతో సంభాషించారు. అనంతరం ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్ ను ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా వాల్ ఆఫ్ ఫేమ్ లో సంతకం చేశారు. అనంతరం కాలేజీలో వందేమాతరం మూవ్ వెంట్ మెమోరియల్ ను మంత్రి ఆవిష్కరించారు. వందేమాతరం ఉద్యమానికి ప్రతీకగా సైన్స్ బ్లాక్ వద్ద వందేమాతరం పార్క్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వందేమాతరం ఉద్యమంలో రాజమండ్రి గవర్నమెంట్ కాలేజీ పాత్రను విద్యార్థులు వివరించారు. విదేశీ విద్యార్థుల పరిశోధనల కోసం నూతనంగా నిర్మించిన సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ బిల్డింగ్ ను ప్రారంభించారు. సీవీ రామన్ ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ సెంటర్ లో ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ తో ఇంటరాక్ట్ అయ్యారు. అరకు కాఫీ కేఫ్ ను సందర్శించారు. విద్యార్థులతో సంభాషించారు. అనంతరం జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడల్లో రాణించిన కళాశాల విద్యార్థులను అభినందించారు. అనంతరం కాలేజీ లైబ్రరీని సందర్శించారు. రేర్ బుక్స్ ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా సమ్ మెడిటేషన్స్ ఆఫ్ 'మార్కస్ ఆరిలియస్ ఆంటోనినస్ ప్రజెంటేషన్ ' పుస్తకాన్ని మంత్రి లోకేష్ కు బహూకరించారు. లిప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషిలి రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోంది. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో కాలేజీలో ఆధునిక వసతులను సమకూర్చారు. రాజమండ్రి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ సహకారంతో రూ.32 లక్షల వ్యయంతో కాలేజీ ఆధునిక డిజైన్ తో మెయిన్ అవుట్ గేట్ ఎలివేషన్ ను నిర్మించారు. పూర్వ విద్యార్థి అయిన నున్న తిరుమల రావు (తిరుమల ఎడ్యుకేషన్ ఇన్ స్టిట్యూషన్స్), రూసా సహకారంతో రూ.70 లక్షల వ్యయంతో ఇండిపెండెంట్ కామర్స్ బ్లాక్ ను నిర్మించారు. అదేవిధంగా పూర్వవిద్యార్థి డాక్టర్ ఏవీఎస్ రాజు(యూఎస్ఏ), సీపీడీసీ సహకారంతో రూ.11 లక్షలు వెచ్చించి సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ సెంటర్ ను నెలకొల్పారు. హన్స సొల్యూషన్స్ రూ.1.2 కోట్ల సీఎస్ఆర్ నిధులు వెచ్చించి ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్ ను ను నిర్మించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రూ.55 లక్షలు వెచ్చించి ఏఐ-డ్రైవన్ డిజిటల్ క్లాస్ రూమ్స్, రూ.కోటి వ్యయంతో రీసెర్చ్ అడ్వాన్సెస్ ఇన్ మెటీరియల్స్ సైన్స్ సెంటర్ అప్ గ్రేడ్, కాలేజీ ఇంటర్నల్ ఫండింగ్ కింద రూ.2.2 కోట్ల వ్యయంతో బుద్ధ భవన్ బ్లాక్ విస్తరణ, రూ.1.2 కోట్ల వ్యయంతో టెక్నోస్పియర్ కంప్యూటర్ ల్యాబ్, రూ.27 లక్షలు వెచ్చించి యాంఫీ థియేటర్, రూ.12 లక్షల వ్యయంతో ఇన్నర్ గేట్, సెంట్రల్ ఆర్చ్ ను నిర్మించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి గవర్నమెంట్ కాలేజీ (అటానమస్) ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జేసీ వై.మేఘా స్వరూప్, రాజమండ్రి ఆర్టీఐహెచ్ నోడల్ ఆఫీసర్ సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





# నియామకాల్లో పారదర్శకత ముఖ్యం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నియామకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ల జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నియామకాల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని కమిషన్ చైర్మన్లకు స్పష్టం చేశారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత్ భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చుని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ చైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. ఈ సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, యూపీఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్, యూపీఎస్సీ కార్యదర్శి శశి రంజన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సదస్సు నేటి శనివారం తో ముగియనుంది. ఈ సదస్సుకు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరుకానున్నారు.

# వృధా జలాలు వాడుకుంటే అభ్యంతరం ఎందుకు?

**● పోలవరం-నల్లమల సాగర్‌కి అనుమతులు ఇవ్వాలి ● సహజ సూత్రాల ప్రకారం దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కి హక్కు ఉంటుంది ● ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బంగాళాఖాతంలో కలిసిపోతున్న గోదావరి వృధా జలాలను దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ వాడుకుంటామంటే ఎవరికి ఏ అభ్యంతరం ఉండాల్సిన అవసరం లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ఆయన కేంద్ర జల్ శక్తి శాఖా మంత్రి సీ.ఆర్.పాటిల్‌తో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు, వివిధ ప్రాజెక్టులకు నిధుల విడుదలపై కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించి, పలు విజ్ఞప్తులు చేశారు. ప్రత్యేకించి విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని కోరమన్నారు. పెండింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని అడిగినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు నీటి భద్రత అత్యంత కీలక అంశమని, రాష్ట్రంలో సాగునీటి-తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టులపై కేంద్ర%-%రాష్ట్ర సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు జరపాలని, గోదావరి, వంశధార బోర్డుల నిబంధనల కు అనుగుణంగా అనుమతులిచ్చి సత్వర పూర్తి కి సహకరించాలని కోరినట్లు రామానాయుడు చెప్పారు. గోదావరి నదీ జలాల వినియోగానికి సంబంధించి వివాదం విషయంలో మాకు పెద్దగా ఆసక్తి లేదన్నారు. ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలు అందరూ బాగుండాలనేదే మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన, ఆశయము అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అంతర్గత రాజకీయ పరిస్థితుల నేపథ్యం కూడా ఈ వివాదానికి కొంత కారణమై ఉండవచ్చు అని రామానాయుడు అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం, సీతమ్మ సాగర్ తదితర ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో ఏపీ ప్రభుత్వం ఎప్పుడూ, అడ్డు పడలేదన్నారు. అలాంటప్పుడు దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ వృధా జలాలను వాడుకుంటామంటే సహకరించాల్సిన అవసరం ఉందని రామానాయుడు చెప్పారు. గడచిన 50 ఏళ్లలో 1.53 లక్షల టిఎంసిల గోదావరి వరద నీరు సముద్రం పాలైపోయిందని, గడచిన ఐదేళ్లలో 20,000 టిఎంసిల నీరు బంగాళాఖాతం పాలయిందన్నారు. ఎగువ రాష్ట్రాల్లో ప్రాజెక్టులు కడితే దిగు రాష్ట్రం నష్టపోతుంది తప్పితే తెలంగాణ ఎడారి అవుతుంది అనడంలో అర్థం లేదు అన్నారు. భారతదేశం సస్యశ్యామలం అవడానికి నదుల అనుసంధాన ప్రక్రియ అత్యంత కీలకమని దివంగత మాజీ ప్రధాని వాజ్ పేయి ఏనాడో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్నది కూడా, అదే కార్యక్రమంగా ఆయన చెప్పారు. ఏటా సగటున మూడు వేల టీఎంసీలు గోదావరి జలాలు సముద్రంలో కలిసిపోతున్నాయని, అందులో కేవలం 200 టీఎంసీలు మాత్రమే మేము ప్రతిపాదించిన ప్రాజెక్టుకు సరిపోతుందన్నారు. ఈ ప్రతిపాదన తక్షణం అంగీకరించి అనుమతులు ఇవ్వాల్సిన అవసరం ఉందని జల శక్తి మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు రామానాయుడు చెప్పారు. పోలవరం జాతీయ ప్రాజెక్టులో వివిధ పనులకు సంబంధించి పెండింగులో ఉన్న అనుమతులు వెంటనే వచ్చేలా చూడాలని, 2011లో జారీ చేసిన స్టాప్ వర్క్ ఆర్డర్ ను శాశ్వతంగా రద్దు చేయాలని, పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువ సామర్థ్యాన్ని ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా 17,500 క్యూసెక్కులకు పెంచి నిర్మిస్తున్నామని, అందుకు అయ్యే వ్యయాన్ని కూడా పోలవరం ప్రాజెక్టు ఖర్చులో చేర్చాలని కోరినట్లు చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని కేంద్ర మంత్రికి సీఎం వివరించారన్నారు. వంశధార నది వివాద ట్రిబ్యునల్ వంశధార నది వివాదానికి సంబంధించి ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుల అమలు ఇంకా పూర్తిగా జరగడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రికి గుర్తు చేశారన్నారు. నేరడి బ్యారేజ్ నిర్మాణం శ్రీకాకుళం జిల్లాలోని కరువు ప్రాంతాల నీటి అవసరాలకు అత్యవసరమని తెలిపారు. దీనికి అనుమతులు మంజూరు చేయాలని కోరామన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంపు వివాదం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున కర్నాటక ప్రభుత్వం దీనిపై ముందుకు వెళ్లకుండా కేంద్ర ప్రభుత్వం నిలువరించాలని పాటిల్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరినట్లు జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు వెల్లడించారు.

# ఢిల్లీలో సీఎం బిజీబిజీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ పర్యటనలో కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రంలో నౌకాశ్రయాలు, నౌకా నిర్మాణం, జలరవాణా రంగాల అభివృద్ధికి కేంద్ర సహకారం ఎంతో కీలకమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సోనోవాల్‌తో జరిగిన సమావేశంలో దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్ అండ్ షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు అంశాన్ని ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన 3,488 ఎకరాల భూమి సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, టెక్నో%-%ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ ఇప్పటికే సిద్ధమైందని వివరించారు. నౌక నిర్మాణానికి అనుబంధంగా %మీవీజు% యూనిట్లు, కామన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో సమగ్ర క్లస్టర్‌గా దుగరాజపట్నాన్ని అభివృద్ధి చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ దృష్టిని కేంద్ర మంత్రికి వివరించారు. "చిప్ టు షిప్" విజన్‌కు అనుగుణంగా షిప్‌బిల్డింగ్ రంగాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యానికి కేంద్రం పూర్తి సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం%-%2014లో పేర్కొన్న హామీలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టుకు జాతీయ ప్రాధాన్యత ఇవ్వాలని, దుగరాజపట్నాన్ని నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌గా త్వరితగతిన ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధిపై కూడా ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టిని ఆకర్షించారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదల లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్%-%1లో జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్లను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని వివరించారు. ఈ నాలుగు హార్బర్ల నిర్మాణానికి మొత్తం రూ.1361.49 కోట్ల వ్యయంతో పనులు చేపట్టామని, ఇందులో జువ్వలదిన్నె హార్బర్‌కు మాత్రమే కేంద్రం నుంచి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించినప్పటికీ, మిగిలిన హార్బర్లకు కేంద్ర సాయం అందాల్సి ఉందని చెప్పారు. ఫేజ్%-%1 పూర్తి చేయడానికి ఇంకా అవసరమైన నిధులను కేంద్రం మంజూరు చేయాలని, అలాగే ప్రకాశం జిల్లా ఓడరేవు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి సాగరమాల పథకం కింద ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి కోరారు. మొత్తంగా ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయాన్ని బలోపేతం చేస్తూ, రాష్ట్రానికి సంబంధించిన కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు వేగం తీసుకురావడమే లక్ష్యంగా పలు అంశాలను ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌ను నౌకాశ్రయాలు, నౌకా నిర్మాణం, మత్స్యరంగ అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపే దిశగా కేంద్రం పూర్తి సహకారం అందించాలని ఆయన స్పష్టంగా కోరారు.

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి

**● ఎన్నికల హామీలను 18 నెలల్లోనే అమలు చేశాము ● రాజకీయాలకు అతీతంగా విద్యారంగంలో సంస్కరణలు ● అద్దంకి నియోజకవర్గంలో విద్యార్థులకు ఉచితంగా 5,542 సైకిళ్ల పంపిణీ ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



అద్దంకి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం బల్లికురవ మండలంలోని వైదన గ్రామంలో మంత్రి గొట్టిపాటి, సహచర మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామితో కలిసి శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా రూ.73 లక్షలతో ఆధునీకరించిన సాంఘిక, సంక్షేమ బాలుర వసతి గృహాన్ని మంత్రులిద్దరూ ప్రారంభించి సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఆ తరువాత వైదన గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ సైడ్ కాలువలను ప్రారంభించారు. అనంతరం మండల పరిషత్ పాఠశాలలో రూ.10 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడనూ ప్రారంభించారు. అదే గ్రామంలో దాతల సహకారంతో రూ.50 లక్షలతో నిర్మించిన ముస్లిం కమ్యూనిటీ హాలును ప్రజలకు అంకితం చేశారు. వైదన జిల్లా పరిషత్ పాఠశాలలో 199 మంది విద్యార్థులకు దాతల సహాయంతో ఉచితంగా సైకిళ్లను మంత్రులు గొట్టిపాటి, డోలా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చామని తెలిపారు. దూరం ఎక్కువగా ఉండే కారణంతో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని.., అద్దంకి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 5,542 మంది ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజ్ విద్యార్థినీ, విద్యార్థులకు దాతలు %ూ==, ాంంఅర్% సేవా సంస్థ నిధులతో సైకిళ్లను ఉచితంగా అందించామని ఆయన తెలిపారు. రాజకీయాలకు సంబంధం లేకుండా, రాజకీయ నాయకుల పేర్లు, పార్టీ గుర్తులు లేకుండా విద్యార్థులందరికీ యూనిఫార్మ్స్, బ్యాగులు, పుస్తకాలతో పాటు షూలు కూడా పంపిణీ చేశామన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా, ప్రతి పాఠశాలలోనూ మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. టీచర్ల కొరత తీర్చేందుకు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు మెగా డిఎస్సీ ద్వారా ఒకేసారి 16,300 ఉపాధ్యాయ పోస్టులను కూటమి ప్రభుత్వంలో భర్తీ చేశామని వెల్లడించారు. పిల్లలు అందరూ కష్ట పడి చదివి ఉన్నత స్థానాలకు వెళ్లాలని మంత్రి గొట్టిపాటి ఆకాంక్షించారు. అదే విధంగా వార్డెన్లు అందరూ విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలని హితవు పలికారు. వైదనలో అంగన్ వాడీ సభ్యులకు మంత్రులు గొట్టిపాటి, డోలా 5జీ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ., సాంఘీక, సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎస్సీ హాస్టల్స్ లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. పెన్షన్లు, ఉచిత బస్, రైతుకు ఆర్థిక సహాయం, పిల్లల చదువులకు చేయూత వంటివి ఎన్నో చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలోనూ రహదారులు అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది రూపాయిల ప్రజాధనంతో నిర్మించిన రోడ్లను దమ్ము ట్రాక్టర్లతో తొక్కించేస్తున్నారని, దీనితో సంవత్సరానికే రోడ్లు ధ్వంసం అవుతున్నాయని మంత్రి గొట్టిపాటి అసహనం వ్యక్తం చేశారు. వాటికి రబ్బరు తొడుగులు వేసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధితో పాటు, ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన విధ్వంసం గురించి కూడా ప్రజలు ఆలోచించాలని మంత్రి గొట్టిపాటి కోరారు. కార్యక్రమంలో కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అవినీతికి ఆస్కారం ఇవ్వద్దు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ను శుక్రవారం ఆంధ్రపదేశ్ వీఆర్వో అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ వి.ఆర్.ఎ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ, ఏపీ గ్రామ సర్వేయర్ల అసోసియేషన్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను మంత్రి అనగాని సత్యప్రసాద్ కు వివరించారు. తమకు ప్రమోషన్లు ఇవ్వాలని మూడు సంఘాల వారు కోరారు. దీనిపై అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి అనగాని హామీ ఇచ్చారు. వీఆర్వో అసోసియేషన్ నాయకులు రవీంద్ర మాట్లాడుతూ తమకు రోజూ గ్రామ సచివాలయాల కెళ్లి హాజరు వేయించుకోవడం సమస్యగా ఉందని, తాము ఎక్కడ పనిలో ఉంటే అక్కడ నుండే హాజరు వేసే విధంగా వెసులుబాటు కల్పించాలని కోరారు. అదే విధంగా రెవిన్యూ శాఖ విధుల్లో ఉన్నప్పుడు కూడా వేరే విధులు కూడా చేయాలని గ్రామ సచివాలయాల అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, దీని వల్ల రెవెన్యూ శాఖ పనిని సరిగ్గా చేయలేకపోతున్నామని తెలిపారు. తమకు గ్రామ సచివాలయాల్లో ఒక కంప్యూటర్ ను ఏర్పాటు చేస్తే ఇక ఈ ఆఫీస్ ద్వారా మాత్రమే రోజువారీ విధులు నిర్వహిస్తామని కోరారు. సర్వేయర్ల అసోయేషన్ నాయకులు మాట్లాడుతూ తమను టెక్నికల్ పోస్టులుగా గుర్తించాలని కోరారు. ఈ అంశాలపైన రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ తో చర్చించి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటానని మంత్రి అనగాని వారికి హామీనిచ్చారు. అయితే వీఆర్వో, వీఆర్ఎ, సర్వేయర్లు అందరూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. అవినీతికి సంబంధించి ఆరోపణలు వస్తున్నాయని, దానికి అస్కారంగా లేకుండా పని చేయాలన్నారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసం మీ దగ్గరికి వచ్చే ప్రజలను సంతృప్తి పరిచేలా పని చేయాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ కోరారు

# పొట్టి శ్రీరాములు పేరిట జె.జె.ఎం.వాటర్ గ్రిడ్ పథకం

**● అమరజీవి జలధార అని నామకరణం ● ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 68 లక్షల కుటుంబాలకు తాగు నీరు సరఫరా ● శనివారం నిడదవోలు నియోజక వర్గం పెరవలిలో పనులకు శంకుస్థాపన**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని దీక్షబూని ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు 'అమరజీవి' పొట్టి శ్రీరాములు గారి పేరును ప్రతి ఒక్కరూ నిత్యం తలచుకొనేలా చేస్తోంది కూటమి ప్రభుత్వం. గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీటి సరఫరాకు ఉద్దేశించిన జె.జె.ఎం.వాటర్ గ్రిడ్ పథకానికి 'అమరజీవి జలధార' అని నామకరణం చేశారు. ప్రతి మనిషి జీవితంలో ఉరుకుల పరుగులన్నీ అన్నపానీయాల గురించే ఉంటాయి. నేను... నా కుటుంబం... వారికి మూడు పూటలా పట్టెడన్నం, స్వచ్ఛమైన నీరు అందించాలనే తపన ప్రతి మనిషికి ఉంటుంది. ఉండాలి. కానీ... నేను, నా కుటుంబం అనే దగ్గరే ఆగిపోకుండా... సమాజం, నా ప్రజలు, నా రాష్ట్రం, నా భాష అని గళమెత్తి, తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయులు శ్రీ పొట్టి శ్రీరాములు పేరును ప్రతి ఒక్కరూ తలచుకొనేలా చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ నిర్ణయించారు. అన్నపానీయాలు మాని, 56 రోజుల పాటు మండుతున్న కడుపు, ఎండిపోయిన డొక్కకు బంకమట్టి రాసుకుని పోరాడిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు గారు. అలాంటి మహా మనిషి త్యాగానికి నివాళిగా అమరజీవి జలధార అని ఖరారు చేశారు.

**అమరజీవి జలధార పోస్టర్ విడుదల**

ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించిన పనులకు శనివారం ఉదయం నిడదవోలు నియోజకవర్గం పెరవలి గ్రామంలో పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. 'అమరజీవి జలధార' పోస్టర్ ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు.

**ప్రాజెక్ట్ వివరాలు**

రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5 ఉమ్మడి జిల్లాల పరిధిలో ఐదు ప్రాజెక్టులు చేపడుతున్నారు

ఉమ్మరి ప్రకాశం, చిత్తూరు, పల్నాడు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి

మొత్తం ప్రాజెక్టు విలువ : రూ. 7,910 కోట్లు

వచ్చే 30 ఏళ్లలో 1.21 కోట్ల మంది దాహార్తి తీర్చడం లక్ష్యం

ఇప్పటికే ప్రకాశం జిల్లాకు సంబంధించిన పనులకు మార్కాపురంలో శంకుస్థాపన చేశారు

రేపు శంకుస్థాపన చేయబోయే పనుల వివరాలు :


పశ్చిమ గోదావరి జిల్లా, తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ, ఏలూరు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల పరిధిలో రెండు ప్రాజెక్టులు

23 నియోజకవర్గాల పరిధిలో 68 లక్షల మంది దాహార్తి తీర్చనుంది

రెండు ప్రాజెక్టుల మొత్తం విలువ రూ. 3,050 కోట్లు

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా : రూ. 1400 కోట్లు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా : రూ.1,650 కోట్లు






# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోండి

● ఆ లక్ష్యం చేరుకునేలా సాధన చేయండి ● ఉద్యోగాలు సాధించేందుకు అకడమిక్స్‌తో ఇండస్ట్రీని అనుసంధానిస్తాం
● కేజీ నుంచి పీజీ వరకు స్త్రీలను గౌరవించేలా ప్రత్యేక కార్యాచరణ ● నైపుణ్యం పోర్టల్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత ప్రభుత్వానిది
● జనవరి నెలలో జాబ్ కేలండర్ విడుదల ● సమాజంలో మనం ఆశించే మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలి
● మా నాన్నగారికి దక్కే గౌరవం నాకూ దక్కాలని అహర్నిశలు కష్టపడుతున్నా ● 'హలో లోకేష్' పేరుతో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి లోకేష్



రాజమహేంద్రవరం: విద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధనకు కృషిచేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి పేర్కొన్నారు. రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన బహిరంగ సభ వేదిక వద్ద 'హలో లోకేష్' పేరుతో మంత్రి నారా లోకేష్ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కాలేజీ ఇంగ్లీష్ లెక్చరర్ ఎన్.శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. డిగ్రీ చదివేప్పుడే ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలు పెంపొందించుకునేలా గవర్నమెంట్ కాలేజీల్లో ప్రభుత్వం ఎలాంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని హరివర్మ అనే విద్యార్థి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇస్తూ.. గ్రాడ్యుయేషన్ తర్వాత కూడా యువత ఉద్యోగాలు పొందేందుకు ఇబ్బందులు పడుతోంది. 173 ఏళ్ల చరిత్ర ఉన్న రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో చదివిన విద్యార్థులకు కూడా ఉద్యోగాలు రావడం లేదు. ఇందుకు అకడమియాతో ఇండస్ట్రీని అనుసంధానించాల్సిన అవసరం ఉంది. విద్యతో పరిశ్రమలను అనుసంధానించాలి. అందుకే ప్రభుత్వం క్లస్టర్ బేస్డ్ విధానంలో ముందుకు వెళుతోంది. ఆయా జిల్లాల్లో సుమారు 22 క్లస్టర్స్ ను గుర్తించాం. అనంతలో ఆటోమోటివ్, కర్నూలులో రెన్యూవబుల్ ఎనర్జీ, ఉత్తరాంధ్రలో ఐటీ, మెడికల్ డివైసెస్ పరిశ్రమలను ప్రోత్సహిస్తాం. లికేజీ నుంచి పీజీ వరకు స్త్రీలను గౌరవించేందుకు ప్రత్యేక కార్యాచరణలి స్త్రీలను గౌరవించాలని పదేపదే చెబుతున్నారు. కానీ సోషల్ మీడియా, మూవీస్ లో అలాంటి పరిస్థితి లేదు. అవి మారకుండా ఈ సమాజంలో మార్పు వస్తుందా అని బీఎస్సీ ఫైనల్ ఇయర్ చదువుతున్న శ్రీదేవి అనే విద్యార్థి అడిగి ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. మా తల్లి గారిని అవమానిస్తే ఎంత ఇబ్బందిపడ్డారో నేను కళ్లారా చూశా. ఆ రోజు నుంచే మూమెంట్ గా చేయాలనే ఆలోచన వచ్చింది. కేజీ నుంచి పీజీ వరకు స్త్రీలను గౌరవించాలనే లక్ష్యంగా పెట్టుకున్నాం. గాజులు తొడుక్కున్నావా, చీర కట్టుకున్నావా లాంటి పదాలను విడనాడాలి. విద్యార్థులకు నైతిక విలువలు చాలా అవసరం. విజయానికి దగ్గరి దారులు లేవు. నైతిక విలువలు పెంపొందించుకోవాలి. అందుకే చాగంటి కోటేశ్వరరావు గారిని సలహాదారుగా నియమించుకున్నాం. నైతిక విలువలపై ఆయన రూపొందించిన పుస్తకాలను విద్యార్థులకు అందజేశాం. మరోవైపు కరిక్యులమ్ ను ప్రక్షాళన చేస్తున్నాం. ప్రతి శనివారం నైతిక విలువలపై క్లాస్ ఏర్పాటుచేస్తాం. మహిళలను కించపరిచే విధంగా ఎవరు వ్యవహరించినా చర్యలు తీసుకునేలా చట్టం తీసుకురావాలని భావిస్తున్నాం. లినైపుణ్యం పోర్టల్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత ప్రభుత్వానిదిలి డిగ్రీ చదివేప్పుడే పార్ట్ టైం జాబ్ చేసే విధంగా ఏమైనా అవకాశాలు కల్పిస్తారా, విదేశాల్లో ఉద్యోగాల కోసం మెంటరింగ్, కెరీర్ కౌన్సిలింగ్ అవసరం ఉంది అని విద్యార్థిని సాత్విక అడిగిన ప్రశ్నకు మంత్రి స్పందిస్తూ.. నైపుణ్యం పోర్టల్ ను కూటమి ప్రభుత్వం రూపొందిస్తోంది. ఆ పోర్టల్ లో ఇంటర్వ్యూకు ఎలా హాజరుకావాలి, ఏవిధంగా సిద్ధం కావాలి, ప్రపంచంలో ఎక్కడ అవకాశాలు ఉన్నాయో ఈ పోర్టల్ ద్వారా తెలియజేస్తాం. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. లిమన కుటుంబ వ్యవస్థ చాలా గొప్పదిలి మీది పెద్దలు కుదిర్చిన వివాహం.. మీ లవ్ ఎలా స్టార్ట్ అయింది అని కీర్తన అనే విద్యార్థిని అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. నాకు చిన్న వయసులోనే పెళ్లి అయింది. అరేంజ్ మ్యారేజీలో అండర్ స్టాండింగ్ ముఖ్యం. మన పర్సనల్ లైఫ్ లో, కెరీర్ లో ఏదైనా సాధించాలంటే అండర్ స్టాండింగ్ తో ముందుకు వెళ్లాలి. బ్రాహ్మణితో ఆ బాండ్ అండర్ స్టాండింగ్ వల్ల వచ్చింది. ఇద్దరం కలిసి అన్ని పనులు సమానంగా చేస్తాం. తల్లిదండ్రులు, అవ్వాతాతల నుంచి మనం నేర్చుకోవాలి. ప్రపంచంలో అతి తక్కువ డైవోర్స్ రేట్ ఉన్న దేశం మనది. మన కుటుంబ వ్యవస్థ చాలా గొప్పది. మీరు బాగా చదువుకుని కంపెనీలు స్టార్ట్ చేయాలి. పదిమందికి ఉద్యోగాలు కల్పించాలి. బ్రాహ్మణి అర్థం చేసుకోవడం, ఆమె సపోర్ట్ వల్లే నేను పాదయాత్ర చేయగలిగా. అండర్ స్టాండింగ్ అనేది చాలా అవసరం. లిజనవరి నెలలో జాబ్ కేలండర్ విడుదలలి 20 లక్షల ఉద్యోగాల కల్పన, జాబ్ కేలండర్ ఎప్పుడు విడుదల చేస్తారని కిషోర్ అనే విద్యార్థి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ గారు పనిచేస్తున్నారు. అందులో భాగంగా స్వర్ణాంధ్ర విజన్ సాధించాలంటే పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కు ఇటీవల శంకుస్థాపన చేశాం. 25 వేల ఉద్యోగాలు కల్పిస్తామని వారు చెప్పారు. గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. రిలయన్స్ డేటా సెంటర్ కూడా రాబోతోంది. ఐదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. 150 కేసులు వేసినా 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియ పూర్తిచేసి 16వేలమందికి ఉద్యోగాలు ఇచ్చాం. 6వేల మందిని కానిస్టేబుళ్లుగా నియమించాం. జనవరి నెలలో జాబ్ కేలండర్ విడుదల చేస్తాం. లిసమాజంలో మనం ఆశించే మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలిలి యువత రాజకీయాల్లో రావాలని అంటున్నారు. మీరు నాకు మెంటర్ గా వ్యవహరిస్తారా అని కిరణ్ అనే విద్యార్థి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. యువత రాజకీయాల్లో రావాలని మేం కోరుకుంటున్నాం. సమాజంలో మనం ఆశించే మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలి. గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన తర్వాత నేను నీకు మెంటర్ గా ఉంటా. నీ ఫోన్ నెంబర్ ఇవ్వు. లిపాఠశాలలు, కళాశాలల్లో క్రీడా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తాంలి కాలేజీలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించాలని, లైబ్రరీ భవనాన్ని విస్తరించాలని శిరీష అనే విద్యార్థి కోరింది. దీనిపై మంత్రి స్పందిస్తూ.. మన రాష్ట్రం నుంచి శ్రీచరణి అంతర్జాతీయ మహిళల క్రికెట్ లో రాణిస్తున్నారు. ఇటీవల ఐసీసీ మహిళల వన్డే ప్రపంచ కప్ లో అద్భుతంగా బౌలింగ్ చేసి మ్యాచ్ విజయంలో కీలకపాత్ర పోషించారు. ఆమెకు ప్రభుత్వం రూ.2.5 కోట్ల నగదు ప్రోత్సహకాన్ని అందించింది. వైజాగ్ లో ఇంటిస్థలం కేటాయించింది. గ్రూప్-1 ఉద్యోగం కూడా కల్పిస్తాం. చాలా మందికి క్రీడల్లో రాణించాలని ఆసక్తి ఉంటుంది. శాప్ ద్వారా క్షేత్రస్థాయిలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం. భవిష్యత్ లో కాలేజీల్లో కూడా క్రీడా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తాం. లివిద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలిలి గతంలో లావుగా ఉండేవారు. మిమ్మల్ని ట్రోల్ చేసేవారు. ఇప్పుడు ఫిట్ గా ఉన్నారు. ట్రోలింగ్స్ పై ఎప్పుడైనా బాధపడ్డారా? అయితే మిమ్మల్ని మీరు ఎలా మోటివేట్ చేసుకున్నారు, మీ డైట్ సీక్రెట్ ఏంటి అని కార్తికేయ అనే విద్యార్థి అడిగి ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. లైఫ్ ఈజ్ ఏ జర్నీ.. నాట్ డెస్టినేషన్. మనం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటాం. ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లాలి. మార్కులు తక్కువగా వచ్చాయని ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సవాళ్లను అధిగమించాలి. నేను సింగిల్ మీల్ మాత్రమే చేస్తా. మీ లాంటి యువతకు త్రీ మీల్స్ అవసరం. లిప్రతి స్టూడెంట్ కు ఏఐ టూల్ ఫ్రీగా అందజేస్తాంలి ప్రతి స్టూడెంట్ కు ఏఐ టూల్ ఫ్రీగా ఇచ్చే ఛాన్స్ ఉందా అని విద్యార్థి అడిగి ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. వందశాతం ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. ఇది మంచి సలహా. నేను జెమినై ఎక్కువగా వినియోగిస్తా. జెమినైని ఉచితంగా అందించే బాధ్యత తీసుకుంటాం. వన్ ఫ్యామిలీ వన్ ఏఐ యూజ్ కేస్ తయారుచేయాలనేది సీఎం గారి లక్ష్యం. లినేను ఈ స్థాయికి రావడానికి కారణం మా అమ్మగారులి మీ అమ్మగారు కొట్టిన మొదటి దెబ్బ ఎప్పుడు, ఎందుకు అని హర్షవర్ధని అనే విద్యార్థిని అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. మా అమ్మగారు ఇప్పుడు కూడా రెండు దెబ్బలు కొడతారు. అమ్మకు చెప్పకూడని పని చేయకూడదని చాగంటి గారు చెప్పారు. నేను ఈ స్థాయికి రావడానికి కారణం మా అమ్మగారు. క్రమశిక్షణ ఆమె వద్ద నేర్చుకున్నా. అమ్మ ప్రేమ అన్ కండిషనల్. తల్లిని ప్రతిఒక్కరూ గౌరవించాలి. లిపరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలిలి హయ్యర్ ఎడ్యుకేషన్ పై విజన్ ఏంటి అని కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. మన పాఠాలు ఇండస్ట్రీ ఓరియెంటెడ్ గా ఉండాలి. కరిక్యులమ్ రీవ్యాంప్ చేస్తున్నాం. రీసెర్చ్ కూడా చాలా అవసరం. ప్రధాని గారు కూడా వచ్చే ఏడాది నుంచి పరిశోధనలకు ఎక్కువ నిధులు కేటాయించాలని భావిస్తున్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్ ను కూడా స్ట్రీమ్ లైన్ చేస్తున్నాం. లోకల్ ఇండస్ట్రీతో ఎక్కువగా టై అప్ కావాలి. పిల్లలకు గ్రేటర్ ఎక్స్ పోజర్ అందించాల్సిన అవసరం ఉంది. కాలేజీలో చదివేప్పుడు మిమ్మల్ని ఎవరైనా ర్యాగింగ్ చేశారా, మీరు ఎవరినైనా ర్యాగింగ్ చేశారా, మీ ఫస్ట్ క్రష్ ఎవరు అని భరత్ అనే విద్యార్థి అడిగి ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. నన్ను ఎవరూ ర్యాగింగ్ చేయలేదు. మా మధ్య ఫ్రెండ్ షిప్ ఉండేది. బ్రాహ్మణి నా ఫస్ట్ అండ లాస్ట్ క్రష్. లిమా నాన్నగారికి దక్కే గౌరవం నాకూ దక్కాలని అహర్నిశలు కష్టపడుతున్నాలి అవినీతి అనేది చాలా పెద్ద సమస్యగా మారింది. అవినీతి కట్టడికి ఎలాంటి చర్యలు తీసుకుంటారు అనే విద్యార్థి ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా వెయ్యి వరకు సేవలందిస్తున్నాం. సంస్కరణలు రావాల్సిన అవసరం ఉంది. సంస్కరణల ద్వారానే అవినీతికి అడ్డుకట్ట పడుతుంది. మంచివారికి ఓటువేయడం ద్వారా మార్పు సాధ్యం. 2004-05 సమయంలో రాజకీయాల్లోకి రావాలని నిర్ణయం తీసుకున్నా. చంద్రబాబు గారికి దక్కే గౌరవాన్ని చూసి రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నా. ఏ గౌరవం అయితే మా నాన్నగారికి దక్కుతుందో ఆ గౌరవం నాకూ దక్కాలని అహర్నిశలు కష్టపడుతున్నా. లిఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదులి విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై మంత్రి స్పందిస్తూ.. దేవుడు అనేక పరీక్షలు పెడతాడు. వాటిని జయించే శక్తి కూడా ఇస్తాడు. 2019లో మంగళగిరిలో పోటీ చేసి ఓటమి చెందాను. తర్వాత కసితో పనిచేసి విజయం సాధించాను. మాకూ అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. అందరూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధనకు కష్టపడాలి. ఆత్మహత్యల నివారణకు ఫ్రేమ్ వర్క్ రూపొందిస్తాం. ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదని మంత్రి చెప్పారు. అనంతరం అందరితో కలిసి సెల్ఫీ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి గవర్నమెంట్ కాలేజీ (అటానమస్) ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజమండ్రి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జేసీ వై.మేఘా స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.



## బెదిరింపు రాజకీయాలు మానుకో జగన్


**మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరిక**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్‌లో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర పీపీపీ విధానంపై జగన్ విమర్శల గురించి స్పందించారు. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి బెదిరింపు రాజకీయాలు మానుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర హితవు పలికారు. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి బెదిరింపు రాజకీయాలు మానుకోవాలని, మెడికల్ కాలేజీలపై వైసీపీ సేకరించిన కోటి సంతకాలు బోగస్ సంతకాలే అని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. బెదిరింపు చర్యలతో అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్‌లో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర పీపీపీ విధానంపై జగన్ విమర్శల గురించి స్పందించారు. 'వైఎస్ రాజశేఖరరెడ్డి కూడా పీపీపీ విధానాన్ని కొనసాగించారు. కానీ జగన్‌కు మాత్రం పీపీపీ విధానం నచ్చడం లేదు. పీపీపీ విధానంలో గతంలో జరిగిన అభివృద్ధి జగన్‌కు కనిపించడం లేదు. కేవలం రాజకీయ స్వలాభం కోసం ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై విష ప్రచారం చేస్తున్నారు. జగన్ విధ్వంసకర మాటలు మాట్లాడుతున్నారు' అంటూ మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని, కేవలం పగటి కలలు కంటూ బెదిరింపు ధోరణితో మాట్లాడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేయడం వల్ల మెడికల్ సీట్లు పెరుగుతాయని, పేదలకు వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. అలాగే జగన్ వ్యాప్తి చేస్తున్న అపోహలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డులు

**తిరుపతికి గోల్డ్, భీమవరానికి సిల్వర్ అవార్డులు**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు-2025 లను కూటమి సర్కార్ ప్రకటించింది. తిరుపతి మున్సిపాలిటీ కి గోల్డ్ అవార్డు, భీమవరం మున్సిపాలిటీకి సిల్వర్ అవార్డులు దక్కాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీలకు ఈ అవార్డులు ప్రకటించగా.. తిరుపతి మ్మొదటిస్థానం, భీమవరం మున్సిపాలిటీ రెండో స్థానం సొంతం చేసుకున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్‌లో విద్యుత్ వినియోగం, ఆదా చేయడంలో కృషి చేసిన మున్సిపాలిటీలకు ఈ అవార్డులు లభించాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు-2025లోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్తా చాటింది. గ్రూప్ -11 విభాగంలో మొదటి స్థానంలో నిలిచి అవార్డు కైవసం చేసుకుంది. వరసగా నాలుగో ఏడాది సైతం జాతీయ ఇంధన సంరక్షణ అవార్డును సాధించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సహా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్తు రంగంలో ఏపీ సాధిస్తున్న పురోగతి, విద్యుత్తు ఆదాలో రాష్ట్రం సాధించిన విజయాల్లో సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి, విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారం ఎంతో ఉందని ఈ సందర్భంగా ఆయన కీర్తించారు. కాగా, జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం సందర్భంగా గత ఆదివారం నాడు ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అవార్డును రాష్ట్రం తరపున ఎస్పీడీసీఎల్ సీఎండీ ఎల్.శివశంకర్ అందుకున్నారు. తాజాగా ఏపీ ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం విజయవాడలో శనివారం నాడు జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆయా మున్సిపల్ కమిషనర్లు అవార్డులు అందుకోనున్నారు.

## సీఎం చంద్రబాబు ఇంటి సమీపంలో చిరుత కలకలం



చిత్తూరు : తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శేషాచల అడవుల్లో చిరుత పులి సంచారం స్థానికంగా కలకలం రేపింది. సీఎం చంద్రబాబు స్వగ్రామం అయిన నారావారిపల్లె గ్రామం సమీపంలో చిరుత సంచరిస్తుండడంతో.. స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో నెమళ్ల కోసం చిరుత తరచూ వస్తోందని స్థానికులు అంటున్నారు. చిరుత సంచారం సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు.. చిరుత తరిమే ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామం వైపు రాకుండా బాణాసంచా కాలుస్తూ శబ్దాలు చేస్తున్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నాం

● ఏపీకి బ్రాండ్ మన సిఎం చంద్రబాబునాయుడు ● కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి
● మంగళగిరితో పోటీపడతామనే ఎమ్మెల్యే సవాల్‌ను స్వీకరిస్తున్నా ● కష్టంలో తోడుగా ఉన్న ఆదిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం ● రాజమండ్రి పట్టణ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్



రాజమండ్రి: ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాజమండ్రిలోని చెరుకూరి వీర్రాజు సుబ్బలక్ష్మి కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన రాజమండ్రి పట్టణ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలకు కార్యకర్తలు ఉంటారు. కానీ తెలుగుదేశం పార్టీకి మాత్రం కుటుంబ సభ్యులు ఉంటారు. కార్యకర్తలను చూస్తే కుటుంబ సభ్యులను చూసినట్లుగా ఉంటుంది. హైదరాబాద్ లో, మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో కుటుంబ సభ్యులకు మాదిరిగా కార్యకర్తలకు చంద్రబాబు గారు భోజన వసతి ఏర్పాటుచేశారు. కార్యకర్తే మా అధినేత. నాయకులు వస్తారు, వెళ్తారు. టీడీపీకి కార్యకర్తలే బలం. అంజిరెడ్డి తాత, మంజుల, తోట చంద్రయ్యలే నాకు స్ఫూర్తి. ఫ్యాక్షన్ దాడిలో చనిపోయిన తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాం. గడిచిన ఐదేళ్లలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. కేసులు పెట్టించుకున్నాం. టీడీపీ కార్యకర్తలు, నేతలపై నమోదు చేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో చెప్పా. 175 స్థానాల్లో 164 స్థానాలు కైవసం చేసుకున్నాం. వై నాట్ 175 అన్నవారు టీం 11కే పరిమితమయ్యారు. లిఏపీకి బ్రాండ్ చంద్రబాబునాయుడు గారులి అహంకారం వద్దు. కష్టపడి పనిచేయాలి. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రూ.4వేల వృద్ధాప్య పెన్షన్ చెల్లిస్తున్నాం. వికలాంగులకు రూ.6వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు చెల్లిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ. తల్లికి వందనం పథకం కింద ఎంత మంది పిల్లలుంటే అంతమందికీ సాయం అందించాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఇచ్చిన ప్రతి హామీ కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది. 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియ పూర్తిచేసి 16వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశాం. 6వేల మందిని కానిస్టేబుళ్లుగా నియమించాం. ఎప్పుడూ లేనివిధంగా పెట్టుబడులు వస్తున్నాయి. ఏపీకి బ్రాండ్ చంద్రబాబునాయుడు గారు. జూనియర్లు, సీనియర్లను సమానంగా గౌరవిస్తాం. పనిచేసే వారినే ప్రోత్సహిస్తాం. లిజగన్ రెడ్డి బెదిరింపులు ఆయన నైజాన్ని మరోసారి బయటపడుతున్నాయిలి బాగా పనిచేసిన వారిని నామినేటెడ్, పార్టీ పదవులతో పైకి తీసుకువెళతాం. పార్టీ శాశ్వతం. టీడీపీని భూస్థాపితం చేస్తామని కొంతమంది ప్రగల్భాలు పలికారు. తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుంది. రాష్ట్రంలో ఒక సైకో ఉన్నాడు. అరెస్ట్ చేస్తానంటున్నాడు. 53 రోజులు మా నాయకుడిని ఇదే రాజమండ్రి జైలులో బంధించి ఏం సాధించారు? మీరు అరెస్ట్ చేస్తే మేం భయపడాలా? నీ కంటే ముందు చాలా మంది పెద్దపెద్ద మాటలు మాట్లాడారు. వారందరి పరిస్థితి ఏమైందో ఆలోచించాలి. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని ఎవరినీ కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదు. పార్టీ నేతలు అలక వీడాలి. సమస్యలు ఏమైనా ఉంటే కలిసికట్టుగా పరిష్కరించుకోవాలి. లిచరిత్ర సృష్టించాలన్నా, తిరిగి రాయాలన్నా టీడీపీతోనే సాధ్యంలి కుప్పం, హిందూపురం నియోజకవర్గాలు టీడీపీ కంచుకోట. ఆ చరిత్ర మనం తిరగరాయాలి. కంచుకోట అంటే మంగళగిరి, రాజమండ్రి అనే విధంగా చరిత్ర తిరగరాయాలి. చరిత్ర సృష్టించాలన్నా, తిరిగి రాయాలన్నా టీడీపీతోనే సాధ్యం. 2019లో భవానీ గారిని గెలిపించారు. కష్టకాలంలో వారు మాకు అండగా నిలబడ్డారు. శాసనసభ సాక్షిగా మా తల్లిని అవమానించినట్లుగానే భవానీని అవమానించారు. ఎన్నో ఇబ్బందులు పెట్టారు. అయినా జై తెలుగుదేశం నినాదానికి ఆదిరెడ్డి కుటుంబం కట్టుబడి ఉంది. లిమంగళగిరితో పోటీపడతామనే ఎమ్మెల్యే సవాల్ ను స్వీకరిస్తున్నాలి పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను తూచా తప్పకుండా అమలుచేయాలి. ఆయా కార్యక్రమాలను మై టీడీపీ యాప్ ద్వారా నమోదు చేయాలి. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నేతలు పాల్గొనాలి. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. వారితో మమేకం కావాలి. మంగళగిరితో పోటీ పడతామని ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఈ సవాల్ ను నేను స్వీకరిస్తున్నా. ప్రజలతో ఆత్మీయంగా ఉంటూ వారితో మమేకం కావాలి. ప్రేమతో వారిని గెలుచుకోవాలి. లిమా కుటుంబానికి ఆదిరెడ్డి కుటుంబం అండగా నిలిచిందిలి 53 రోజుల పాటు చంద్రబాబు గారిని జైలులో అక్రమంగా బంధిస్తే ఆదిరెడ్డి కుటుంబం మాకు అండగా నిలిచింది. దీనిని జీవితాంతం గుర్తుపెట్టుకుంటా. అందరికీ రుణపడి ఉంటా. అందరం కలిసికట్టుగా పనిచేద్దాం. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును నా కుటుంబ సభ్యుడిలా భావిస్తా. కూటమి పార్టీల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తారు. అలాంటి కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలి. కూటమి మధ్య నో క్రాస్ ఫైర్, నో మిస్ ఫైర్, నో విడాకుల్. వచ్చే 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం ఉంటుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నిలుపుతాం. నాడు, నేడు, ఎప్పుడూ ఆదిరెడ్డి కుటుంబం ఏవిధంగా మాకు అండగా నిలబడిందో, అదే విధంగా తెలుగుదేశం పార్టీ కూడా ఆదిరెడ్డి కుటుంబానికి అండగా నిలబడుతుందని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జోనల్ కోఆర్డినేటర్ సుజయ్ కృష్ణ రంగారావు, నియోజకవర్గ పరిశీలకులు బి.వెంకటకృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో**

## ప్రముఖుల ఆస్తులు అటాచ్




న్యూఢిల్లీ: బెట్టింగ్ యాప్స్ కోసం సెలబ్రెటీలు కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఇటీవల బెట్టింగ్ యాప్స్ కోసం ప్రమోషన్ చేసిన వారిపై ఈడీ కొరడాఝులిపిస్తుంది. ఆన్‌లైన్ బెట్టింగ్, మనీ లాండరింగ్ నిరోధక చట్టం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అధికారులు దూకుడు పెంచారు. పీఎంఎల్ ఏ కేసులో ప్రముఖుల ఆస్తులను అటాచ్ చేశారు. ఇప్పటికే నటులు సోనూసూద్, నేహాశర్మ ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ, తాజాగా మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప, టీఎంసీ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి, నటి ఊర్వశి రౌతేలా తల్లి ఆస్తులు సైతం అటాచ్ చేశారు.

## నేడు మల్లన్న దర్శనానికి సీఈసీ జ్ఞానేశ్ కుమార్

● ఇప్పటికే శ్రీశైలం చేరుకున్న సిఈసీ
● ఉదయం మహాహారతి కార్యక్రమంలో పాల్గొననున్న జ్ఞానేశ్ కుమార్ దంపతులు

నంద్యాల: శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను భారత ఎన్నికల ప్రధాన కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ దంపతులు దర్శించుకున్నారు. జ్ఞానేశ్ కుమార్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు స్వామీఅమ్మవార్ల దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా సీఈసీ మాట్లాడుతూ.. శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకోవడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. పరమశివుడు, అమ్మవారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని అన్నారు. అనంతరం 'జై భారత్- జై హింద్' నినాదాలు చేశారు.కాగా, మూడ్రోజుల పర్యటనలో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో జ్ఞానేశ్ కుమార్ పర్యటిస్తున్నారు. ఈ మేరకు ఇవాళ(శుక్రవారం) మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయానికి జ్ఞానేశ్ కుమార్ దంపతులు చేరుకున్నారు.సాలార్ జంగ్ మ్యూజియం వంటి చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తారు. డిసెంబర్ 21న హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో తెలంగాణ బూత్ లెవల్ ఆఫీసర్లతో ఆయన సమావేశం అవుతారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈఓ) సి.సుదర్శన్ రెడ్డి, పలువురు ఎన్నికల అధికారులు సీఈసీకి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డుమార్గాన ఆంధ్రప్రదేశ్‌కు చేరుకున్నారు.

సీఈసీ పర్యటన వివరాలు ఇవే.. డిసెంబర్ 20న ఉదయం శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో మహాహారతి కార్యక్రమంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ దంపతులు పాల్గొంటారు. అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరుతారు. అక్కడ గోల్కొండ కోట, చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం వంటి చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తారు. డిసెంబర్ 21న హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో తెలంగాణ బూత్ లెవల్ ఆఫీసర్లతో ఆయన సమావేశం అవుతారు. ఎన్నికల ప్రక్రియ సహా పలు అంశాలపై దిశానిర్దేశం చేస్తారు.

# నేడు గోదావరి జిల్లాలలో పవన్ కల్యాణ్ పర్యటన

● రూ.3,050 కోట్లతో జలజీవన్ మిషన్ ప్రాజెక్టుకు భూమిపూజ ● ఉభయ గోదావరి జిల్లాల్లో జల్‌జీవన్ మిషన్ పనులకు నిధుల కేటాయింపు ● ఏర్పాట్లను మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ



కాకినాడ : ఉమ్మిడి గోదావరి జిల్లాలకు రక్షిత నీటిని అందించడానికి కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకాన్ని తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. శనివారం వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు నిర్మాణ పనుల శంకుస్థాపన కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తూర్పుగోదావరి జిల్లా పెరవలి రానున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ పరిశీలించారు. ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల్లో జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.3,050 కోట్లు. నిర్మాణ పనులకు భూమిపూజ అనంతరం బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సభకు 12 వేల మందికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రేపు పెరవలిలో ఉపముఖ్యమంత్రి పవన్ పర్యటన- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్?

'రాష్ట్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తుంది. జలజీవన్ మిషన్ గోదావరి జలాల ప్రాజెక్టు శంకుస్థాపనకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తూర్పుగోదావరి జిల్లా పెరవలి రానున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలలో 3 వేల 50 కోట్ల రూపాయలతో ప్రాజెక్టును అమలు చేయనున్నారు.' -మంత్రి కందుల దుర్గేష్?

విజ్జేశ్వరం వద్ద ఒకటి ధవలేశ్వరం వద్ద మరొక గ్రిడ్?

: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో రూ.1,400 కోట్ల రూపాయలతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రూ. 1,650 కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తారని వివరించారు. ఇందుకోసం విజ్జేశ్వరం వద్ద ఒకటి ధవలేశ్వరం వద్ద మరొక గ్రిడ్? ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో భూగర్భ జలాలను వెలికి తీసి ట్యాంకుల ద్వారా అందిస్తామని చెప్పినప్పటికీ చేయలేకపోయారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం శంకుస్థాపన జరుగుతున్న ప్రాజెక్టు ద్వారా భూగర్భ జలాలు కాక గోదావరి జలాలను శుద్ధిచేసి ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలు ప్రజలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ప్రాజెక్ట్ శంకుస్థాపనకు నిడదవోలు నియోజకవర్గం ఎంపిక చేయడం పట్ల మంత్రి దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు.పల్లెల్లో ప్రతి ఇంటికీ తాగునీరు : ప్రజలకు మెరుగైన రోడ్లు, స్వచ్ఛమైన నీరు అందించడమే లక్ష్యంగా అధికారులు పనులు చేపట్టాలని గతంలోనే చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. జలజీవన్ మిషన్ పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా సాంకేతిక పరంగా శాఖలో మార్పులు అవసరమన్నారు. ఇప్పటికే ఉన్న నీటి సరఫరా పథకాల అమలు సమర్థంగా సాగాలన్నారు. నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలు సక్రమంగా చేపట్టాలని పవన్‌కల్యాణ్ సంబంధిత అధికారులని ఆదేశించిన విషయం విదితమే. పల్లెల్లో ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్న మోదీ ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్ పనులు ముందుకు తీసుకువెళ్తున్నట్లు తెలిపారు.


AU SMALL FINANCE BANK

Registered Office:19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001. www.aubank.in

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **20 January 2026 between 11:00 AM – 3:00 PM** (Time) at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)**

TUNI -2566000031347|CHITTOOR - CB ROAD -25660001292667 25660001156815|VIJAYAWADA BRANCH -25660001220655 25660001102697|DEVARAPALLI -25660000765135 25660001249270 25660001249550|SUJATHA NAGAR-ONGOLE -25660000573196 25660000320804|MURALI NAGAR-VISAKHAPATNAM -25660000809255 25660000363762|NELLORE-BV NAGAR -25660001280060 25660001159689 25660001224667|ANAKAPALLE -25660000294811|CHIRALA -25660000340675|ALLAGADDA -25660000304825|VINUKONDA -25660000504728|KOVUR -25660000751942 25660001228610|JANGAREDDIGUDEM -25660000747740|TIRUPATI - RC ROAD -25660001119595|GUNTUR -25660001129896 25660001281408|PONNUR -25660001160766|DARSI -25660001267175|MACHILIPATNAM -25660001293365

**Note:** The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
Manager
AU Small Finance Bank Limited

## స్వేచ్ఛా వాణిజ్యంతో సువర్ణ యుగం

ట్రంప్ మొదటి నుంచీ డైవర్సిటీ వీసా లాటరీ పద్ధతిని వ్యతిరేకిస్తున్నారు. ఇప్పుడు పోర్చుగీసు జాతీయుడు రెండు చోట్ల కాల్పులకు పాల్పడిన ఘటనతో ఆయన కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. గ్రీన్ కార్డ్ లాటరీ ప్రోగ్రామ్ అమలును ఆపివేయించారు. ఈ ఏడాది నవంబరులోనే వాషింగ్టన్ డీసీలో రహమానుల్లా లకన్‌వాల్ అనే ఆఫ్ఘన్ జాతీయుడు నేషనల్ గార్డ్ సభ్యులపై దాడికి పాల్పడ్డాడు. అతడు నాలుగేళ్ల క్రితమే అమెరికాకు వలస వచ్చాడని దర్యాప్తులో గుర్తించారు. దీంతో అఫ్గానిస్థాన్? సహా పలు దేశాల నుంచి అమెరికాకు వలస వచ్చే వారిని స్క్రీనింగ్ చేసే ప్రమాణాలను ట్రంప్ సర్కారు మరింత కఠినతరం చేసింది.

# చైనాకు కౌంటర్‌గా భారత్‌తో చేతులు కలిపిన అమెరికా!

●డిఫెన్స్ బిల్లుకు ట్రంప్ ఆమోదం ●క్వాడ్ ద్వారా భారత్‌తో బంధం బలోపేతం ● డిఫెన్స్ పాలసీ బిల్లుకు ట్రంప్ ఆమోదం



న్యూఢిల్లీ : ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనాతో కొనసాగుతున్న వ్యూహాత్మక పోటీలో ఆధిపత్యం సాధించడమే లక్ష్యంగా అమెరికా కీలక ముందడుగు వేసింది. భారత్తో సంబంధాలను మరింత లోతుగా, విస్తృతంగా పెంపొందించుకునే ఉద్దేశంతో వార్షిక డిఫెన్స్ పాలసీ బిల్లుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ యాక్ట్ 2026గా పేరుగాంచిన ఈ చట్టం భారత్-అమెరికా రక్షణ భాగస్వామ్యాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లనుందని విశ్లేషకులు చెబుతున్నారు.

**సవాళ్లను ఎదుర్కొనేందుకు!**

ఈ చట్టం ద్వారా క్వాడ్ కూటమి (భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా)లో భారత్ పాత్రకు మరింత ప్రాధాన్యం లభించనుంది. స్వేచ్ఛాయుతమైన, బహిరంగ ఇండో-పసిఫిక్ ప్రాంతం అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాధించడమే ప్రధాన ఉద్దేశమని బిల్లులో స్పష్టంగా పేర్కొన్నారు. ముఖ్యంగా చైనా నుంచి ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు అమెరికా తన మిత్ర దేశాలతో కలిసి ముందుకు సాగనున్నట్లు వెల్లడించింది.

**చైనాపై ఆధిపత్యం సాధ్యమవుతుందని!**

బిల్లుకు సంతకం చేసిన అనంతరం అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ, దేశీయ, విదేశీ బెదిరింపుల నుంచి మాతృభూమిని రక్షించడమే ఈ చట్టం ప్రధాన లక్ష్యమన్నారు. రక్షణ రంగంలో పారిశ్రామిక పునాదులను బలోపేతం చేయడంతో పాటు, సైనిక సామర్థ్యాన్ని పెంచేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. భారత్తో డిఫెన్స్ రంగంలో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లినప్పుడే ఇండో-పసిఫిక్లో చైనాపై ఆధిపత్యం సాధ్యమవుతుందని ట్రంప్ వ్యాఖ్యానించారు.

**కీలకమైన అంశాలు ఇవే!**

నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ యాక్ట్ 2026 ప్రకారం, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అమెరికా రక్షణ మిత్రదేశాలతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాలని కాంగ్రెస్ అభిప్రాయపడింది. ఇందులో భాగంగా భారత్తో ద్వైపాక్షిక, బహుళపాక్షిక స్థాయిలో సహకారం పెంచాలని సూచించింది. సంయుక్త సైనిక విన్యాసాలు, రక్షణ వాణిజ్యం, సముద్ర భద్రత, విపత్తుల సమయంలో మానవతా సహాయం, విపత్తు నిర్వహణలో సహకారం వంటి అంశాలు ఇందులో కీలకంగా ఉన్నాయి.

**యుద్ధస్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమాలపై దృష్టి**

ఈ చట్టం ద్వారా అమెరికా రక్షణ శాఖ (డిపార్ట్మెంట్ ఆఫ్ వార్), శక్తి శాఖకు చెందిన జాతీయ భద్రతా కార్యక్రమాలు, విదేశాంగ శాఖ, హోంల్యాండ్ సెక్యూరిటీ, గూఢచారి విభాగాలు తదితర శాఖలకు నిధులు కేటాయించేందుకు అనుమతి లభించింది. అనవసరమైన, తీవ్రవాద కార్యక్రమాలకు నిధులను తగ్గించి, సైనికుల యుద్ధస్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమాలపై దృష్టి పెట్టనున్నట్లు ట్రంప్ స్పష్టం చేశారు.

**చట్టం అమల్లోకి వచ్చిన 180 రోజుల్లో నివేదిక!**

మరోవైపు భారత్- అమెరికా వ్యూహాత్మక భద్రతా సంభాషణలో అణు బాధ్యతా నియమాలపై సంయుక్త సంప్రదింపుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఈ చట్టం పేర్కొంది. 2008లో కుదిరిన పౌర అణు సహకార ఒప్పందం అమలుపై సమీక్ష చేయడం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా భారత్లోని అణు బాధ్యతా నియమాలను సరిపోల్చే అవకాశాలపై చర్చించడమే దీని లక్ష్యం. ఈ అంశంపై చట్టం అమల్లోకి వచ్చిన 180 రోజుల్లో నివేదిక సమర్పించాలని, ఆ తర్వాత ఐదేళ్ల పాటు ప్రతి ఏడాది నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

**వ్యూహాత్మక సంబంధాల్లో కీలక మైలురాయి!**

అలాగే ఇండో- పసిఫిక్లో రక్షణ పారిశ్రామిక రంగ సహకారాన్ని పెంచేందుకు ప్రత్యేక భద్రతా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని రక్షణ, విదేశాంగ కార్యదర్శులకు సూచించింది. ఈ కార్యక్రమంలో భారత్తో పాటు ఆస్ట్రేలియా, జపాన్, దక్షిణ కొరియా, ఫిలిప్పీన్స్, న్యూజిలాండ్ వంటి దేశాలను భాగస్వాములుగా ఆహ్వానించనుంది. మొత్తంగా ఈ బిల్లు అమల్లోకి రావడం భారత్%-%అమెరికా వ్యూహాత్మక సంబంధాల్లో కీలక మైలురాయిగాఇండో-పసిఫిక్ ప్రాంతంలో అమెరికా రక్షణ మిత్రదేశాలతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాలని కాంగ్రెస్ అభిప్రాయపడింది. ఇందులో భాగంగా భారత్తో ద్వైపాక్షిక, బహుళపాక్షిక స్థాయిలో సహకారం పెంచాలని సూచించింది. సంయుక్త సైనిక విన్యాసాలు, రక్షణ వాణిజ్యం, సముద్ర భద్రత, విపత్తుల సమయంలో మానవతా సహాయం, మారనుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. క్వాడ్ వేదికగా ఇరుదేశాల మధ్య సహకారం మరింత బలపడుతూ, ఇండో-పసిఫిక్లో భద్రతా సమీకరణాలు కొత్త మలుపు తిరగనున్నట్లు అంచనా వేస్తున్నారు.

## విపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నిరవధిక వాయిదా

● వీబీ జీ-రామ్-జీ బిల్లును ఆమోదించిన సభ ● సుదీర్ఘ చర్చ తర్వాత మూజువాణి ఓటుతో రాజ్యసభలో బిల్లు ఆమోదం● రాజ్యసభ నుంచి విపక్షాలు వాకౌట్ ● మహాత్మా గాంధీ ఫొటోలతో పార్లమెంటు బైట విపక్షాల నిరసన



ఢిల్లీ: కాలుష్యంపై చర్చించకుడానే లోక్ సభ నిరవధిక వాయిదా పడింది. నిన్న వీబీ జీ-రామ్-జీ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఇవాళ కూడా విపక్షాల నిరసనలు కొనసాగుతున్నాయి. వీబీ జీ-రామ్-జీ బిల్లును ఆమోదించడాన్ని నిరసిస్తూ పార్లమెంట్ ఆవరణలో మహాత్మా గాంధీ ఫొటోలతో విపక్షాల నిరసనకు దిగాయి. రాత్రంత సంవిధాన్ సదన్ ముందు బఆసవటఆవసణమూల్ ఎంపీలు నిరసనలు తెలిపారు.తెల్లవారుజాము దాకా అక్కడే ఉండి ఎంపీలు నిరసనలు తెలిపారు. రాజఁసభ నుంచి విపక్షాలు వాకౌట్ చేశాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ గాఁరంటీ ఫర్ రోజ్గార్, ఆజీవికా మిషన్-గ్రామీణ(జీ రామ్ జీ) బిల్లుకు గురువారం పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. తొలుత లోక్సభలో విపక్షాల నిరసనల మధేఁ మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించారు. ఈ బిల్లు పట్ల ప్రతిపక్ష సభుఁలు తీవ్ర ఆగ్రహం వఁక్తం చేశారు.సభలో బిల్లరతులను చించేశారు. ప్రభుత్వానికి వఁతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. మోదీ ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వఁవస్థను నాశనం చేస్తోందని, గాఁదీజీ ఆశయాలు, ఆదర్శు నీరుగారుస్తోందని మండిపడ్డారు.పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ఏమిటని నిలదీశారు. గాఁదీజీ వారసత్వాన్ని నామరూపాల్లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ కుట్ర అని ఆరోపించారు. జీ రామ్ జీ బిల్లుపై లోక్సభలో దాదాపు 8 గంటలపాటు చర్చ జరిగింది.జీ రామ్ జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ చౌహాన్ గురువారం మధాఁహ్నం రాజఁసభలో ప్రవేశపెట్టారు. బిల్లును ప్రతిపక్ష సభుఁలు వఁతిరేకించారు. సమగ్ర పరిశీలన కోసం పార్లమెంటరీ కమిటీకి పంపించాలని డిమాండ్ చేశారు. బిల్లులో సవరణలు సూచించడానికి తగినంత సమయం ఇవ్వోరారు. సుదీర్ఘ చర్చ తర్వాత మూజువాణి ఓటుతో అర్ధరాత్రి దాటాక రాజఁసభలో బిల్లు ఆమోదం పొందింది.

# ఉస్మాన్ హాదీ తీవ్రవాది

● భారత్‌ను రెచ్చగొడుతున్న యూనస్ ప్రభుత్వం ● బంగ్లాదేశ్ మాజీ విద్యామంత్రి సంచలన ఆరోపణలు ● అల్లర్లకు యూనస్ ప్రభుత్వం కారణమని ఆగ్రహం




ఢాకా : గతేడాది జూలైలో బంగ్లాదేశ్‌లో జరిగిన తిరుగుబాటులో కీలక నాయకుల్లో ఒకరైన షరీఫ్ ఉస్మాన్ హాదీ మరణం తర్వాత బంగ్లాదేశ్ మరోసారి భగ్గుమంది. రాజధాని ఢాకా సహా దేశంలోని పలు ప్రాంతాల్లో నిరసనలు, హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి, దీంతో దేశవ్యాప్తంగా ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ నేపథ్యంలో, డిసెంబర్ 18న అర్ధరాత్రి తర్వాత నిరసనకారులు బంగ్లాదేశ్ మాజీ విద్యా మంత్రి మొహిబుల్ హసన్ చౌదరి ఇంటికి నిప్పు పెట్టింది. న్యూస్ ఏజెన్సీ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం బంగ్లాదేశ్ ఎన్నికలను ఆలస్యం చేయడానికి అశాంతిని సృష్టిస్తోందని మొహిబుల్ హసన్ చౌదరి ఆరోపించారు. ఉద్యమకారులను జిహాదీ భావజాలం కలిగిన తీవ్రవాదులుగా ఆయన అభివర్ణించారు. "ఉస్మాన్ హాదీ మరణాన్ని అల్లర్లు రేపడానికి, ఎన్నికలను ఆలస్యం చేయడానికి ఒక సాకుగా ఉపయోగిస్తున్నారు. భారత రాయబార కార్యాలయంపై దాడి చేయడం వెనుక భారతదేశాన్ని రెచ్చగొట్టి, అరాచకాన్ని సృష్టించాలనే ఉద్దేశ్యం ఉంది" అని మొహిబుల్ హసన్ అన్నారు.'యూనుస్ ప్రభుత్వమే జనాలను రెచ్చగొట్టింది"ఉస్మాన్ హాదీ మరణానికి భారత హైకమిషన్‌తో సంబంధం ఏమిటి? వారు భారత రాయబార కార్యాలయాన్ని మూసివేయాలని కోరుకున్నారు. యూనస్ ప్రభుత్వమే ప్రజలను రెచ్చగొట్టింది. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో పరిస్థితి ఎలా ఉందంటే, ప్రస్తుత ప్రభుత్వ సలహాదారులు పైనుంచి రెచ్చగొడుతున్నారు, ఆపై పోలీసులకు లేదా సైన్యానికి మౌనంగా ఉండమని చెబుతున్నారు" అని అన్నారు.ఉస్మాన్ హాదీ ఒక తీవ్రవాది: మొహిబుల్ హసన్షేక్ హసీనా మంత్రివర్గంలో మాజీ మంత్రి అయిన మొహిబుల్ హసన్ చౌదరి మాట్లాడుతూ, "ఉస్మాన్ హాదీ ఒక తీవ్రవాది, అతను ఇతరుల రక్తాన్ని చిందించాలని మాట్లాడేవాడు. ఈ సాకుతో యూనస్ ప్రభుత్వం ఇతర తీవ్రవాద రాజకీయ పార్టీల సహాయంతో అతని తీవ్రవాదులను, వారి అనుచరులను రెచ్చగొట్టి దేశవ్యాప్తంగా అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నించింది. మొహమ్మద్ యూనస్ ప్రధాన లక్ష్యం ఎన్నికలను ఆలస్యం చేయడం. భారత హైకమిషన్‌పై దాడి తర్వాత ఢిల్లీ స్పందిస్తుందని వారు ఆశించారు." అని అన్నారు. "వీరు జిహాదీ మనస్తత్వం కలిగిన తీవ్రవాదులు, వీరు కొంతకాలం అధికారాన్ని చేపట్టారు, ఇప్పుడు అది తమ పని కాదని గ్రహించిన తర్వాత, వారు కేవలం రాజకీయాల్లోనే ఉండాలని కోరుకుంటున్నారు. ఈ వ్యక్తులు వీలైనంత వరకు అరాచకాన్ని, అస్తవ్యస్తతను సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు" అని ఆయన అన్నారు.

తమిళనాడులో 97 లక్షలు

# గుజరాత్‌లో 73 లక్షల ఓట్లు తొలగింపు

న్యూఢిల్లీ: త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తమిళనాడులో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితాను ఎన్నికల కమిషన్ శుక్రవారంనాడు విడుదల చేసింది. డిసెంబర్ 19వ తేదీ శుక్రవారం నాటికి 6.41 కోట్ల ఓటర్లకు గాను 5.43 కోట్ల మంది దరఖాస్తులు సమర్పించారు. రికార్డు స్థాయిలో 97 లక్షల మందికి పైగా (15 శాతం) ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. సవరణ తర్వాత తమిళనాడులో మొత్తం ఓటర్ల సంఖ్య 5.43 కోట్లుగా తేలింది.

ఫేజ్1లో రికార్డు స్థాయిలో ఓటర్ల నమోదుఎస్ఆర్ఎఫ్ మొదటి ఫేజ్‌లో మొత్తం 6,41,14,587 మంది ఓటర్లకు గాను రికార్డు స్థాయిలో 5,43,76,755 ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంలు సమర్పించారని, ఓటర్ల పార్టిషిపేషన్ 84 శాతం ఉందని తమిళనాడు సీఈఓ కార్యాలయం తెలిపింది. తొలగింపులో 26 లక్షల 94 వేల 672 మందిని మరణించిన ఓటర్లుగా తేల్చింది. 66,44,881 మంది ఓటర్లు బదిలీ అయ్యారని, మరో 3,39,278 మంది వేర్వేరు ప్రాంతాల్లో ఓటర్లుగా ఉన్నారని తెలిపింది.గుజరాత్‌లోనూ ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తికావడంతో ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించారు. మొత్తం 5.08 కోట్ల మంది ఓటర్లకు గాను 4.34 కోట్ల మంది ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించారు. దీంతో ముసాయిదా జాబితాలో చోటుచేసుకున్న ఓటర్ల సంఖ్య 4.34 కోట్లుగా తేలింది. 73.73 లక్షల ఓటర్లను ముసాయిదా జాబితా నుంచి తొలగించారు. వీరిలో మరణించిన ఓటర్లు 18,07,278 మంది ఉండగా, ఆబ్సెంట్ అయిన ఓటర్లు 9,69,662 మంది, శాశ్వతంగా మైగ్రేట్ అయిన ఓటర్లు 40,25,553 మంది, రెండు చోట్ల పేర్లు నమోదు చేసుకున్న వారు 3,81,470 మంది.






# జగన్ బతుకంతా ఫేక్ ప్రచారమే

- ఢిల్లీలో వైసీపీ ఎంపీలు చేసే నాటకాలు ఏంటో.. ● గల్లీలో జగన్ అబద్ధాలు ఏంటో అర్థం కావడం లేదు.
- మెడికల్ కాలేజీలు పీపీపీ విధానంలోనే నిర్మిస్తే బాగుంటుందని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పేర్కొంది.
- వైసీపీ ఎంపీ గురుమూర్తి పీపీపీ విధానానికి అనుకూలంగా సంతకం చేశారు ● పరకామణి కేసు చిన్నది అనడంతో దేవాలయాలు, హిందువులపై జగన్ అభిప్రాయం ఏంటో అర్థమవుతుంది. ● చెడ్డీల కంపెనీ పక్క రాష్ట్రాలకు తరిమేసిన జగన్
- గూగుల్ తీసుకొచ్చాడనటం హాస్యాస్పదం. ● మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఎన్నికల ఫలితాల తర్వాత జగన్మోహన్ రెడ్డి కేవలం బెంగళూరు ప్యాలెస్‌కే పరిమితమై, వారానికి రెండు రోజులు చుట్టపు చూపుగా ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. గతంలో తన సలహాదారులు చెప్పిన 175కి 175 సీట్లు వస్తాయనే భ్రమలో ఉండి, తీరా 11 సీట్లకు పరిమితమైనా ఆయనలో మార్పు రాలేదని ఎద్దేవా చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శాసనసభకు వచ్చి ప్రజల పక్షాన పోరాడే ధైర్యం లేక, అమరావతి మహిళల టెంట్ల ముందు పరదాలు కట్టుకుని తిరిగిన జగన్, ఇప్పుడు అబద్ధాలతో కూడిన ప్రెస్ మీట్లు పెడుతూ కాలక్షేపం చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిన్న విజయవాడలో ఆయన చేసిన విన్యాసాల వల్ల సామాన్య ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులతో నరకం చూశారని మండిపడ్డారు. నాడు ఐదేళ్ల పరిపాలనలో శాసనసభకు వెళ్లాలన్నా, సెక్రటేరియట్‌కు వెళ్లాలన్నా వేలాది మంది పోలీసులను పెట్టి, అమరావతి మహిళల టెంట్ల ముందు పరదాలు కట్టుకుని వెళ్లిన పిరికి చరిత్ర జగన్ ది. అలాంటి వ్యక్తి ఇవాళ తగుదునమ్మా అంటూ గవర్నర్ దగ్గరకు వెళ్తూ తన పెయిడ్ బ్యాచ్‌తో జిందాబాదులు కొట్టించుకోవడం హాస్యాస్పదంగా ఉంది. పదవుల కోసం ఆరాటపడుతూ విష ప్రచారాలు చేస్తే ప్రజలు నమ్మరని హెచ్చరించారు. చంద్రబాబు ఇంట్లో పింక్ డైమండ్ ఉందని, దొంగిలించారని నాడు విషప్రచారం చేసి, చివరకు కోర్టులో చెంపలు వేసుకుని కేసు వెనక్కి తీసుకున్నది వాస్తవం కాదా? బెట్టింగుల్లో కుర్రాడు చనిపోతే కూడా రాజకీయ లబ్ధి కోసం తెలుగుదేశం పార్టీ మీద బురద జల్లిన చరిత్ర మీది. ఇవాళ పీపీపీ విధానంపై అబద్ధాలు చెప్తున్నారు. జిల్లా ఆసుపత్రులు, బోధనా ఆసుపత్రులు ప్రైవేటు భాగస్వామ్యంతో కలిసి పనిచేస్తేనే ప్రభుత్వాలపై భారం తగ్గుతుందని, తక్కువ ఖర్చుతో ఎక్కువ మంది వైద్య విద్యార్థులు తయారవుతారని కేంద్ర ప్రభుత్వం, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ, నీతి ఆయోగ్ స్పష్టమైన సిఫారసులు చేశాయి. ఏకంగా 31 మంది ఎంపీలు దీనికి మద్దతుగా సంతకాలు చేశారు. కానీ జగన్ మాత్రం ఢిల్లీలో ఒక మాట, గల్లీలో ఒక మాట చెబుతూ డ్రామాలు ఆడుతున్నారు. ఇవాళ వైద్య విద్యలో సెల్ఫ్ ఫైనాన్స్ సీట్ల పేరుతో ఫీజులు రూ. 12 లక్షల నుండి రూ. 25 లక్షల వరకు పెరిగాయంటే దానికి కారణం జగన్ రెడ్డి హయాంలో తెచ్చిన జీవోలే. సొంత నిర్ణయాలతో ఫీజులు పెంచి, పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసిన జగన్, ఇప్పుడు నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు పట్టుబట్టి మంగళగిరికి ఎయిమ్స్ ఆసుపత్రిని తీసుకువస్తే, ఐదేళ్ల కాలంలో దానికి కనీసం మంచినీళ్లు ఇవ్వడానికి కూడా జగన్ రెడ్డికి మనసు రాలేదు. ఎయిమ్స్ కు ఐదేళ్లలో 20 లక్షల మంది రోగులు వచ్చారు. వందలాది మంది మెడికల్, నర్సింగ్ విద్యార్థులు అక్కడ చదువుకుంటున్నారు. కృష్ణా నది పక్కనే ఆసుపత్రి ఉన్నా, మంచినీళ్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు, సిబ్బంది ట్యాంకర్లతో నీళ్లు కొనుక్కొని పోసుకున్న పరిస్థితి నెలకొంది. చంద్రబాబు గారికి, కేంద్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే కుట్రతోనే జగన్ అక్కడ కనీస సౌకర్యాలు కల్పించలేదు. ఇంత దుర్మార్గపు మనస్తత్వం ఉన్న వ్యక్తి ఇప్పుడు విద్యార్థులను ఉద్ధరిస్తానంటే ఎవరు నమ్ముతారు? పీపీపీ విధానానికి మద్దతుగా ఎంపీ గురుమూర్తి అనుకూలంగా సంతకం చేశారు.

పీపీపీ విధానంపై తప్పుడు ప్రచారం చేయడానికి వైవీ సుబ్బారెడ్డి నేతృత్వంలో వైసీపీ ఎంపీలు కేంద్ర మంత్రి దగ్గరకు వెళ్తే, అక్కడ వారికి గడ్డి పెట్టారు. "మా దగ్గరకు వచ్చి ఒక మాట చెబుతారు, బయటకు వెళ్లి కాలేజీలు అమ్మేస్తున్నారని అబద్ధాలు చెబుతారా? మీకు బుద్ధి జ్ఞానం ఉందా?" అని కేంద్రం వారిని నిలదీసింది. పార్లమెంటరీ స్థాయి సంఘం దగ్గర సంతకం పెట్టి, ఇప్పుడు బయట నాటకాలు ఆడుతున్న జగన్ రెడ్డికి సమాధానం చెప్పే ధైర్యం ఉందా? అత్యంత ఆధునికమైన వైద్యం అందించడానికి, వైద్య సీట్లు పెంచడానికి ప్రభుత్వం పీపీపీ విధానంతో ముందుకెళ్తుంటే, అడ్డంకులు సృష్టించడం జగన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాడు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో లేకపోయేసరికి నిరాశతో పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు, ఆయన మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే 'ఎన్టీఆర్ వైద్యసేవ' కింద దాదాపు రూ. 6,000 కోట్లు ఖర్చు చేసింది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా గత 18 నెలల్లోనే 90 వేల మందికి పైగా బాధితులకు రూ. 900 కోట్ల నుండి రూ. 1,000 కోట్లు అందజేసి చంద్రబాబు నాయుడు గారు అండగా నిలిచారు. మరి ఐదేళ్ల జగన్ పాలనలో ఇలాంటి సాయం చేయడానికి ఎందుకు మనసు రాలేదని ప్రశ్నిస్తున్నారు. 108, 104 సేవలు పీపీపీ విధానంలో నడుస్తున్నప్పుడు, ఇప్పుడు కొత్తగా మెడికల్ కాలేజీల విషయంలో పీపీపీ అంటే 'అమ్మేస్తున్నారు' అని అబద్ధాలు చెప్పడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. రాష్ట్రానికి జీవనాడి వంటి పోలవరం ప్రాజెక్టును జగన్ తన అహంకారంతో, తెలివితక్కువ నిర్ణయాలతో నాశనం చేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో సమయం వృథా చేసి, డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి కారణమయ్యారు. గోదావరి వరదలు డయాఫ్రం వాల్ మీదుగా వెళ్లేలా చేసి ప్రాజెక్టును ఏళ్ల తరబడి వెనక్కి నెట్టారు. ఐదేళ్లు తాడేపల్లిలో ముక్కు మూసుకుని కూర్చున్న జగన్, ఇప్పుడు ప్రాజెక్టు పనులు పరుగులు పెడుతుంటే భరించలేక కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. విశాఖపట్నంలోని రుషికొండను బోడికొండగా మార్చి, తన కుటుంబం కోసం మూడు బ్లాకులు, కార్యాలయం కోసం మిగతా భవనాలు కట్టుకున్నారు. దీనికోసం దాదాపు రూ. 463 కోట్లు ప్రజాధనాన్ని ఖర్చు చేసి, ఇప్పుడు కేవలం రూ. 230 కోట్లే ఖర్చు అయిందని అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుని అమాయక ప్రజలను రెచ్చగొట్టాలని చూడటం జగన్ కుతంత్రాల్లో భాగమేనన్నారు. భారతీయ సంస్కృతికి ప్రతీక అయిన 'యోగా'పై కూడా జగన్ తన కడుపుమంటను బయటపెట్టుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ఆంధ్రప్రదేశ్‌ను 'యోగాంధ్రప్రదేశ్'గా మార్చాలని సంకల్పించి, యోగా డేను ఇక్కడ నిర్వహించే అవకాశం ఇస్తే, దానిపై కూడా విషం చిమ్మడం దుర్మార్గమన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులతో లోకేష్ బాబు నేతృత్వంలో అద్భుతంగా యోగా కార్యక్రమాలు జరిగితే, వాటిపై అవాకులు చవాకులు పేలడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. జగన్ రెడ్డి ఇప్పటికైనా తన అబద్ధాలను, విష ప్రచారాలను మానుకోవాలని, ప్యాలెస్ రాజకీయాలు ఇక సాగవని హెచ్చరించారు. 164 సీట్లతో కూటమిని గెలిపించింది పరిపాలన చేయడానికని, కేవలం 11 సీట్లకే పరిమితమైన జగన్ రెడ్డికి అసలు ప్రశ్నించే అధికారం లేదు. ధైర్యం ఉంటే శాసనసభకు వచ్చి చర్చించకుండా, బయట ఉండి ప్రభుత్వంపై అవినీతి, దోపిడీ అని అబద్ధాలు ప్రచారం చేయడం సిగ్గుచేటు. 16 నెలలు జైల్లో ఉండి, ఇప్పటికీ 23 కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్, ఇతరులను జైలుకు పంపుతానని మాట్లాడటం హాస్యాస్పదం. కోర్టులు మొట్టికాయలు వేసినా, నిన్న లోక్ భవన్ ముందు పెయిడ్ బ్యాచ్‌తో జిందాబాదులు కొట్టించుకుంటూ తన మానసిక స్థితిని బయటపెట్టుకున్నారు. మీ అవినీతి వల్ల మీ మంత్రులు, అధికారులు జైలు ఊసలు లెక్కపెడుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. తిరుమల శ్రీవారి పరకామణిలో జరిగిన దొంగతనాన్ని కూడా 'చిన్న కేసు' అని కొట్టిపారేయడం జగన్ రెడ్డికి దేవాలయాల మీద ఉన్న గౌరవం ఎలాంటిదో సూచిస్తోంది. రూ. 14 .5 కోట్లు కట్టించానని చెప్పుకోవడం కాదు, వెంకటేశ్వర స్వామితో పెట్టుకుంటే అన్నీ కక్కిస్తాడని ప్రజలు నమ్ముతున్నారు. ఏడు కొండలను రెండు కొండలు అని మార్చాలని చూసినా, పరకామణిని చిన్నది అన్నా ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారు. పులివెందుల మెడికల్ కాలేజీ కోసం రూ. 481 కోట్లు ఖర్చు చేసిన జగన్, మార్కాపురం, ఆదోని, పాడేరు లాంటి వెనుకబడిన ప్రాంతాల కాలేజీలకు ఎందుకు నిధులు ఇవ్వలేదు? గిరిజన ప్రాంతాల్లో భూసేకరణ కూడా పూర్తి చేయకుండానే 'కట్టేశాం' అని అబద్ధాలు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం పీజీ కోర్సులకు ఇచ్చిన రూ. 700 కోట్లను కూడా సద్వినియోగం చేయకుండా కాలేజీలను నిర్వీర్యం చేశారు. రుషికొండ ప్యాలెస్ మీద ఉన్న శ్రద్ధ గిరిజన బిడ్డలకు అందాల్సిన వైద్యం మీద ఎందుకు లేదన్నారు.

పీపీపీ విధానం అంటే కాలేజీలు అమ్మేయడం కాదని, ఇది కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్, పార్లమెంటరీ కమిటీలు సూచించిన మేలైన పద్ధతి అని అన్నారు. గతంలో బెజవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కార్డియాలజీ డిపార్ట్‌మెంట్‌ను పీపీపీకి ఇచ్చింది జగన్ కాదా? ఇప్పుడు మాత్రం కాలేజీలు అమ్మేస్తున్నారని, సీట్లు అమ్మేస్తున్నారని తప్పుడు కూతలు కూయడం తగదు. పీపీపీ విధానం ద్వారానే అదనంగా 220 మెడికల్ సీట్లు, కోటాలో మరో 110 సీట్లు పెరుగుతున్నాయి. పేద బిడ్డలు డాక్టర్లు కావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో ఎన్టీఆర్ వైద్య సేవ, ఆయుష్మాన్ భారత్ ద్వారా 100% కార్పొరేట్ వైద్యం అందుతుంటే, తట్టుకోలేక జగన్ మళ్ళీ కుట్రలు చేస్తున్నారు. ఏదో ఒక ఉద్యమం పేరుతో రోడ్డు



మీదకు వచ్చి డ్రామాలు చేసి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. ప్రజలు, మేధావులు ఈ వాస్తవాలను గమనించి జగన్ మోసపూరిత మాటలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. నాడు చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల వల్లే నేడు మన బిడ్డలు ప్రపంచ దేశాల్లో ఐటీ రంగంలో రాణిస్తున్నారు. రెవెన్యూ డివిజన్‌కు ఒక ఇంజనీరింగ్ కాలేజీ, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని తీసుకురావడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు కంప్యూటర్, ఏఐ క్వాంటం కంప్యూటింగ్ యుగంలో కోట్లాది రూపాయలు సంపాదిస్తూ తమ కుటుంబాలను ఆదుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ రంగాల్లో మొత్తం 36 మెడికల్ కాలేజీలు నడుస్తుండటం మనందరికీ గర్వకారణం. చంద్రబాబు గారి హయాంలో నీతి ఆయోగ్ ర్యాంకింగ్స్‌లో వైద్య ఆరోగ్య రంగంలో ఆంధ్రప్రదేశ్ 4వ స్థానంలో ఉంటే, జగన్ తన ఐదేళ్ల పాలనలో దానిని 10వ స్థానానికి దిగజార్చారని ధ్వజమెత్తారు.

మెడికల్ కాలేజీ సీట్ల ఫీజులు పెరగడానికి కారణం జగన్ తెచ్చిన జీవోలేనని, ఆ పాపాన్ని ఇప్పుడు ప్రభుత్వం మీద రుద్దాలని చూడటం సిగ్గుచేటన్నారు. గూగుల్ వంటి సంస్థలను తానే తెచ్చానని చెప్పుకునే జగన్, ఉన్న కంపెనీలను కూడా రాష్ట్రం నుంచి పంపించి ఇప్పుడు క్రెడిట్ కోసం పాకులాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రస్తుతం రూ. 53 వేల కోట్ల పైచిలుకు పనులు జరుగుతున్నాయని, 16 వేల మంది సిబ్బంది అహోరాత్రులు శ్రమిస్తున్నారు. త్వరలోనే ఈ సంఖ్య 30 వేలకు చేరబోతోంది. ఇవన్నీ చూసి ఓర్వలేక జగన్ తన 'సాక్షి' పత్రిక ద్వారా విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. విశాఖలో లక్షల కోట్ల పెట్టుబడులు, 4.5 లక్షల ఉద్యోగాల కల్పనపై కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో స్పష్టత వచ్చినా, జగన్ తన ప్యాలెస్‌లో కూర్చుని టీవీలు పగలగొట్టుకుంటూ కడుపుమంటతో రగిలిపోతున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు గారికి 'ఎకనామిక్ టైమ్స్' నుంచి బిజినెస్ రిఫార్మర్ అవార్డు వస్తే, దానిని కూడా తట్టుకోలేక జగన్ విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని మంచిని అభినందించడం నేర్చుకోవాలని హితవు పలికారు. తాడేపల్లి ప్యాలెస్‌లో లేదా లోక్ భవన్ ముందు పరదాలు కట్టుకుని మాట్లాడటం కాదు, ధైర్యం ఉంటే మీడియా అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని జగన్‌కు సవాల్ విసిరారు. నిన్న విలేకరులు ప్రశ్నలు అడుగుతారని భయపడి పావుగంటలోనే దుకాణం సర్దేసి పారిపోయిన జగన్ రెడ్డి, తన ధైర్యం ఏపాటిదో నిరూపించుకున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు మీ నాటకాలను ఇకపై సహించబోరని, స్థితిలో ఉన్నారని హెచ్చరించారు.

### పదవీ విరమణ చేసిన రోజునే

# పెన్షన్ ప్రయోజనాలు

**రాష్ట్ర ప్రిన్సి పల్ అకౌంటెంట్ జనరల్ ఎస్. శాంతిప్రియ**



(సూర్య స్టేట్ బ్యూరో కరస్పాండెంట్) :ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ చేసిన వెంటనే పెన్షన్ ప్రయోజనాలు అందజేయాలనే కృతనిశ్చయంతో ఉన్నామని రాష్ట్ర ప్రిన్సి పల్ అకౌంటెంట్ జనరల్ ఎస్. శాంతిప్రియ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె సూర్య ప్రతినిధి తో మాట్లాడుతూ ఈ నెల నుంచే కొన్ని విభాగాల ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ పెన్షన్ చెల్లింపు ఆర్డర్ పత్రాలను ఆన్లైన్ ద్వారా అందజేస్తామని, .అదే విధంగా ఆన్లైన్ దరఖాస్తు విధానంపై అవగాహన కల్పించేందుకు ఒక ప్రత్యేక వీడియోను అందుబాటులోకి తెచ్చామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ అదాలత్ నిర్వహిస్తున్నామని. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నేరుగా పెన్షనర్లతో మాట్లాడి డీడీవోల సమక్షంలోనే వారి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశామని, డీడీవోలు, పెన్షనర్ల సమన్వయంతో తక్షణ పరిష్కారం సాధ్యపడుతుందని అన్నారు. పెన్షనర్లకు డాక్యుమెంటేషన్ ను స్వయంగా ఆన్లైన్లో చేసుకునే సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఆర్బీపీఎస్ ప్రక్రియ ద్వారా ఏజీ కార్యాలయానికి చేరుకున్న పెన్షన్ పత్రాలను పరిశీలించి పదవీ విరమణ బెనిఫిట్స్ ను త్వరగా అందిస్తున్నామని ఆమె తెలిపారు.

# ఆపన్న హస్తంతో ఆటో అందించి

- సీఎం హామీతో ఆటో డ్రైవర్ కుటుంబంలో వెలుగులు
- బంగారు కుటుంబానికి పీ4 మార్గదర్శుల చేయూత




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిపేదలు అన్ని విధాలా ఎదిగేలా చేయూతనిచ్చేందుకు రాష్ట్రంలో ఓ యజ్ఞంలా అమలవుతున్న పీ4 కార్యక్రమంతో ఓ బంగారు కుటుంబంలో కొత్త వెలుగులు వచ్చాయి. ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవం సమయంలో గౌరవ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు తాడేపల్లి పరిధిలోని సీతానగరంలో ఉంటున్న పఠాన్ అఫ్సర్ ఖాన్ బంగారు కుటుంబానికి మార్గదర్శి అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ రూ. 3.30 లక్షల విలువైన ఎలక్ట్రిక్ ఆటోను సమకూర్చి సుస్థిర జీవనోపాధికి చేయూతనందించింది. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. మార్గదర్శులతో కలిసి కలెక్టరేట్లో లబ్ధిదారుకు ఆటో తాళాలు అందజేశారు. ఈ ఏడాది అక్టోబర్లో విజయవాడ అజిత్సింగ్నగర్లో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ సీఎం.. అఫ్సర్ ఖాన్ ఆటోలో ప్రకాశం బ్యారేజీ మీదుగా ప్రయాణించి అజిత్సింగ్ నగర్ చేరుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి అఫ్సర్ ఖాన్ కుటుంబ స్థితిగతులను, క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఏం చదువుతున్నారు, ఆటో నడపడం ద్వారా రోజుకు ఎంత వస్తుంది.. ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? అని అడగ్గా.. తనకు ఇద్దరు కుమారులు ఉన్నారని.. ఒక అబ్బాయి ఇంజనీరింగ్, మరో అబ్బాయి ఇంటర్ చదువుతున్నాడని, భార్య కుట్టుమిషన్ పని చేస్తోందన్నారు. ఆటో నడపటం ద్వారా రోజుకు రూ. 900 వరకు వస్తోందని, అయితే ఆటో పాతది అయిపోవడంతో రిపేర్లకే ఎక్కువ మొత్తం ఖర్చవుతోందని వివరించారు. దీంతో గౌరవ సీఎం తప్పకుండా చేయూతనందిస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఎదగాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ చొరవతో అఫ్సర్ ఖాన్కు అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ (జగ్గయ్యపేట) సహకారంతో శుక్రవారం కలెక్టేట్ లో ఆటోను అందజేశారు.

ఈ సాయం మరువలేనిది: అఫ్సర్ ఖాన్ పీ4 కార్యక్రమం ద్వారా ఆటో అందుకోవడం చాలా ఆనందంగా ఉందని.. ఒక రోజు కలెక్టర్ గారు ఫోన్ చేసి వెంటనే కలవమని చెప్పారు. కలెక్టర్ గారిని కలవగానే మా కుటుంబ సభ్యులను కూర్చోపెట్టి మాట్లాడి గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ ప్రకారం కొత్త ఆటో సమకూర్చుతున్నట్లు చెప్పారు. పీ4 కార్యక్రమం ద్వారా అల్ట్రాటెక్ సిమెంట్ సంస్థ నుండి ఆటో ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు లబ్ధిదారు అఫ్సర్ ఖాన్ అన్నారు. ఈ చేయూత ఎన్నటికీ మరువలేనిదని పేర్కొన్నారు. ఈ సహకారంతో పీ4 కార్యక్రమ స్ఫూర్తితో కుటుంబాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకుంటానని, సమాజ అభివృద్ధిలో తాను కూడా భాగస్వామిని అవుతానని అన్నారు. కార్యక్రమంలో అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్, బాలాజీ సిమెంట్ వర్క్స్ యూనిట్ హెడ్ శివరాజ్ వరదరాజన్, యూనిట్ హెఆర్ హెడ్ జి.మోహన్రావు, లైజన్ హెడ్ డి.జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ భాషల వినియోగాన్ని విస్తృతం చేయాలి

- ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ బీ. తిరుపతి రావు ● విజ్ఞాన్‌లో భారతీయ భాషా పరివార్‌పై జాతీయ సదస్సు ప్రారంభం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి విజ్ఞాన్స్ వర్సిటీలో 'భారతీయ భాషా పరివార్'పై జాతీయ సదస్సు ప్రారంభం. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు భారతీయ భాషల వినియోగాన్ని మరింత విస్తృతంగా పెంచాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ బీ. తిరుపతి రావు సూచించారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఇంగ్లీష్, ఇతర భారతీయ మరియు విదేశీ భాషల విభాగం ఆధ్వర్యంలో భారతీయ భాషా సమితి, విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సహకారంతో "భారతీయ భాషా పరివార్ %-% భారతీయ భాషల అధ్యయనంలో పారడైమ్ షిఫ్ట్" అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ సదస్సు శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది.

సదస్సులో ముందుగా "భారతీయ భాషా పరివార్ ఏ న్యూ ఫ్రేమ్ వర్క్ ఇన్ లింగ్విస్టిక్స్", "భారతీయ భాషా పరివార్ పర్సెప్షన్ అండ్ హారిజన్స్" అనే రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ బీ. తిరుపతి రావు మాట్లాడుతూ భారతదేశ భాషలకు సుమారు ఐదు వేల సంవత్సరాల సుదీర్ఘ సంస్కృతి, చరిత్ర ఉన్నదని పేర్కొన్నారు. ప్రపంచంలోని అనేక పాశ్చాత్య భాషలతో పోలిస్తే భారతీయ భాషల వారసత్వం అత్యంత పురాతనమైనదని తెలిపారు. బ్రిటీష్ భాష అయిన ఆంగ్లానికి కేవలం రెండు వేల సంవత్సరాల చరిత్ర మాత్రమే ఉన్నదని ఆయన వివరించారు. ఆంగ్ల భాషలో మొట్టమొదటి పద్య రచన 14వ శతాబ్దంలోనే ప్రారంభమైతే, భారతీయ భాషల్లో 11వ శతాబ్దానికే మహత్తరమైన సాహిత్య గ్రంథాలు రచించబడినట్లు గుర్తుచేశారు. ఇది భారతీయ భాషల సాహిత్య సంపద ఎంత విశాలమైనదో స్పష్టంగా చూపిస్తుందని అన్నారు. క్రీస్తుపూర్వం 3 నుంచి 4 శతాబ్దాల కాలంలో పాశ్చాత్య సాహిత్యంలో ప్లేటో, అరిస్టాటిల్ వంటి తత్వవేత్తలు తమ ఆలోచనలను ప్రతిపాదించినప్పటికీ, అదే కాలంలో భారతదేశంలో వాటికంటే కూడా అత్యంత ప్రభావవంతమైన భరత మహర్షి రచించిన 'నాట్యశాస్త్రం' విశ్వవ్యాప్త ప్రాధాన్యతను సంతరించుకున్నదని తెలిపారు. నాట్యం, సంగీతం, నాటక శాస్త్రాలకు పునాది వేసిన ఈ గ్రంథం భారతీయ జ్ఞాన సంపదకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. భారతీయ భాషలు, సాహిత్యం, తత్వశాస్త్రం కేవలం గతానికి చెందినవిగా కాకుండా, నేటి సమాజానికి, భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలిచే శక్తిని కలిగి ఉన్నాయని ప్రొఫెసర్ బి. తిరుపతి రావు స్పష్టం చేశారు. అందుకే భారతీయ భాషల అధ్యయనం, పరిశోధనలకు విశ్వవిద్యాలయాలు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయ భాషలను వేర్వేరు భాషలుగా కాకుండా ఒకే కుటుంబంగా (భాషా పరివార్) అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంస్కృతం, ప్రాకృతం, అపభ్రంశం, ద్రావిడ, ఇండో%-%ఆర్యన్, ముండ, టిబెటో%-%బర్మన్ భాషల మధ్య ఉన్న అంతర్గత సంబంధాలను సమగ్రంగా విశ్లేషించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇప్పటివరకు భాషల అధ్యయనం ప్రధానంగా పాశ్చాత్య నమూనాల ఆధారంగా సాగిందని, ఇకపై భారతీయ భాషలను భారతీయ ఆలోచనా విధానం, సాంస్కృతిక నేపథ్యం, తాత్విక దృక్పథం ఆధారంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. జాతీయ విద్యా విధానం%-%2020లో మాతృభాషలు, ప్రాంతీయ భాషల్లో బోధనకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా భాషా అధ్యయన రంగంలో విప్లవాత్మక మార్పు సాధ్యమవుతుందని అన్నారు. భారతీయ భాషలు కేవలం సాహిత్యానికి మాత్రమే పరిమితం కావని, విజ్ఞానం, సాంకేతికత, తత్వశాస్త్రం, న్యాయశాస్త్రం, వైద్యం వంటి అనేక రంగాల్లో జ్ఞాన ప్రసారానికి కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఉన్నత విద్యా సంస్థలు భారతీయ భాషల్లో పరిశోధనలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

స్థానిక భాషల్లో పరిశోధనలతో జ్ఞానం ప్రజలకు చేరువ : ప్రొఫెసర్ ఎన్. సంపత్ కుమార్ ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన నెల్లూరులోని సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ స్టడీస్ ఇన్ క్లాసికల్ తెలుగు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సంపత్ కుమార్ మాట్లాడుతూ స్థానిక భాషల్లో పరిశోధనలు జరగడం వల్ల జ్ఞానం సమాజానికి మరింత చేరువవుతుందని అన్నారు. అనువాద అధ్యయనాలు భారతీయ భాషల మధ్య అనుసంధానాన్ని బలపరుస్తాయని తెలిపారు. విద్యార్థులు భారతీయ భాషలను కేవలం ఉద్యోగ అవకాశాల కోణంలోనే కాకుండా, జ్ఞాన సాధనగా, మేధో వికాస సాధనంగా చూడాలని సూచించారు. భాషా పరిశోధనల ద్వారా సృజనాత్మకతతో పాటు విశ్లేషణాత్మక ఆలోచన పెరుగుతుందని పేర్కొన్నారు.

డిజిటల్ టెక్నాలజీతో భారతీయ భాషలకు ప్రపంచ గుర్తింపు : ప్రొఫెసర్ బీమ్ రావ్ భోసాలే

కర్ణాటకలోని సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బీమ్ రావ్ భోసాలే మాట్లాడుతూ డిజిటల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆధునిక భాషా సాధనాల వినియోగం ద్వారా భారతీయ భాషలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని తెలిపారు. భాషా వైవిధ్యమే భారతదేశ సాంస్కృతిక ఐక్యతకు బలమని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు భాషా పరిశోధనలకు కేంద్రాలుగా మారాలని, భాషలను చరిత్ర, సమాజశాస్త్రం, సాంకేతికతతో అనుసంధానం చేస్తూ అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

దేశవ్యాప్తంగా భాషా నిపుణుల పాల్గొనడం : ఈ జాతీయ సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ భాషా నిపుణులు, వివిధ విశ్వవిద్యాలయాల అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొని భారతీయ భాషల పరస్పర సంబంధాలు, భాషా వారసత్వం, భాషా అధ్యయనాల్లో ఆధునిక దృక్పథాలపై తమ పరిశోధనా పత్రాలు, అభిప్రాయాలను ప్రస్తావించారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థులు, పరిశోధకుల్లో భారతీయ భాషల ప్రాముఖ్యతను మరింత బలంగా చాటిచెప్పడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏజీఐసీఎల్ ఎండీగా ఎస్వీఆర్ శ్రీనివాస్

- బాధ్యతల స్వీకరణ
- పలు కీలక ప్రాజెక్టుల్లో ముఖ్యభూమిక



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్వీఆర్ శ్రీనివాస్ (శొంఠి వెంకట రత్న శ్రీనివాస్) బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అమరావతిలోని రాయపూడి ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో సాయంత్రం 4 గంటలకు రెండో ఫ్లోర్‌లోని తన ఛాంబర్‌లో ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. 1989 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఎస్వీఆర్ శ్రీనివాస్ మహారాష్ట్ర క్యాడర్ అధికారి. పాలనా సంస్కరణలు, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, పోర్టుల అభివృద్ధి వంటి రంగాల్లో ఆయన విశేష అనుభవాన్ని సంపాదించారు. దేశంలోని మౌలిక వసతుల అభివృద్ధిలో మైలురాయిగా నిలిచిన అటల్ సేతు (ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్) ప్రాజెక్టు విజయవంతమైన అమలులో ఆయన కీలక బాధ్యతలు నిర్వహించారు. సుమారు 22 కిలోమీటర్ల పొడవుతో దేశంలోనే అతిపెద్ద సముద్ర వంతెనగా నిలిచిన ఈ ప్రాజెక్టు ముంబై%-%నవీ ముంబై అనుసంధానాన్ని బలోపేతం చేయడమే కాకుండా జేఎన్‌పీటీ పోర్టుకు కనెక్టివిటీని మెరుగుపరచి, దక్షిణ ముంబైలో ట్రాఫిక్ భారాన్ని గణనీయంగా తగ్గించింది. ఈ ప్రాజెక్టు అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం, జపాన్ అంతర్జాతీయ సహకార సంస్థ నుంచి లభించిన నిధుల సమర్థ వినియోగం, ఇంజినీరింగ్, పర్యావరణం, ఆర్థిక అంశాల సమగ్ర నిర్వహణలో ఎస్వీఆర్ శ్రీనివాస్ కీలక పాత్ర పోషించారు. అలాగే ముంబై పోర్ట్ ట్రస్ట్ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో పోర్టు ఆధారిత పునర్వికాసానికి దిశానిర్దేశం చేస్తూ సంప్రదాయ కార్గో కార్యకలాపాల నుంచి ఆధునిక లాజిస్టిక్స్, వాటర్‌ఫ్రంట్ అభివృద్ధి దిశగా మార్పుకు పునాది వేశారు. మహారాష్ట్రలో పట్టణ మౌలిక వసతులు, గృహనిర్మాణం, రవాణా మరియు భూవినియోగ ప్రణాళికల అభివృద్ధిలో ఆయన అందించిన సేవలు విశేషంగా నిలిచాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రత్యేక వాహక సంస్థ గా ఏర్పాటైన అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తామని ఎస్వీఆర్ శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు. రాజధాని అభివృద్ధిలో భాగంగా గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం, ఎన్టీఆర్ విగ్రహం, స్మార్ట్ పరిశ్రమలు, ఐకానిక్ వంతెన, స్పోర్ట్స్ సిటీ, రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, రోప్‌వే, ఇన్నర్ రింగ్ రోడ్ (తో పాటు ఇతర ప్రత్యేక ప్రాజెక్టుల అమలు,ా పర్యవేక్షించనుందని ఆయన పేర్కొన్నారు.

# 'అభా' ఖాతాల రూపకల్పనలో ఏపీ టాప్

- దేశంలో తొలి రాష్ట్రంగా గుర్తింపు ● ఐ.ఐ.హెచ్.ఎం.ఆర్. అధ్యయనంలో వెల్లడి
- కేంద్రం నుంచి ప్రోత్సాహకంగా రూ.22 కోట్లు రాక! ● డీఎస్ హెచ్ చక్రధరబాబు వెల్లడి
- మంగళగిరిలో జరిగిన ప్రత్యేక సదస్సు

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, డిసెంబర్ 19 అభా (ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంటు) ఖాతాలను సృష్టించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశంలోనే తొలిస్థానంలో ఉందని రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (డీఎస్చ్) చక్రధరబాబు వెల్లడించారు. రాష్ట్ర జనాభాలో 4.84 (96%) కోట్ల మందికి అభా ఖాతాలు రూపొందించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా వైద్య రంగానికి చెందిన డాక్టర్లతోపాటు ఇతర సిబ్బందిలో 65.242 మంది వివరాలు 'హెల్త్ ప్రొఫెషనల్ రిజిస్ట్రీ'లో నమోదయ్యాయన్నారు. అలాగే 26,083 ఆసుపత్రుల (హెచ్ఎస్ఆర్) వివరాలు కూడా రిజిస్ట్రీలో నమోదైనట్లు చెప్పారు.

ఇందులో అన్ని రకాల ప్రభుత్వాసుపత్రులు ఉన్నాయని పేర్కొన్నారు. అభా ఖాతా నెంబర్లు పొందిన వారిలో 7.50 కోట్ల ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు అభాతో అనుసంధానమైనట్లు పేర్కొన్నారు. అభా సాయంతో రోగులు అసుపత్రులకు వెళ్లినప్పుడు వారికి గతంలో అందిన చికిత్స వివరాలు, ల్యాబ్ రిపోర్టులు, ఇతర సమాచారం డిజిటల్ గా భద్రపరిచేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనివల్ల భవిష్యత్తులో సదరు వ్యక్తుల అనుమతితో పూర్వ రికార్డులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అంతేకాకుండా దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా ఈ వివరాలు చూసే వెసులుబాటు ఉందని పేర్కొన్నారు మంగళగిరిలోని హాయ్ ల్యాండ్ లో శుక్రవారం జరిగిన సదస్సులో బెంగుళూరుకు చెందిన

ఇన్సిట్యూట్ ఆఫ్ హెల్త్ మేనేజ్మెంటు రీసెర్చి ప్రతినిధులు ఏపీతోపాటు రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ అనుమతితో చేసిన అధ్యయనంలో గుర్తించిన వివరాలను వెల్లడించారు. మిగిలిన రాష్ట్రాల్లోనూ డిజిటలీకరణ మొదలైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే ముందంజలో ఉందన్నారు. ఎన్.సి.డి. సర్వేలో భాగంగా ఇంటింటికి వెళ్లి అభాలు సృష్టించామన్నారు.

బహుళ ప్రయోజనాలు!

సదస్సు ముగింపు అనంతరం డీఎస్ హెచ్ చక్రధరబాబు, రాష్ట్ర ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ సమన్వయ అధికారి బీవీరావు, రీసెర్చ్ సంస్థ ప్రతినిధులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. "14 నెంబర్లతో ఉన్న అభాను ఆధార్ కార్డుల మాదిరిగా ఆరోగ్య రంగంలో వినియోగించనున్నారు. రాష్ట్రంలో 7.50 కోట్ల ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులను అభాతో అనుసంధానం చేసినట్లు తెలిపారు డిజిటలైజేషన్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నందుకు రూ.22 కోట్లు ప్రోత్సాహకంగా అందింది. ఏప్రిల్, 2023 నుంచి ఈ ప్రోత్సాహక నగదు అందిందన్నారు. రెగ్యులర్ బడ్జెటు కింద వచ్చిన రూ.18.5 కోట్లకు అదనంగా ప్రోత్సాహక నగదు వచ్చింది. ఇన్స్టిట్యూటు ఆఫ్ హెల్త్ మేనేజ్మెంటు రీసెర్చి (ఐహెచ్ఎంఆర్–బెంగుళూరు) రువాండ, ఘన, బ్రెజిల్, ఫిన్లాండ్, భారత్లో అధ్యయనం చేసింది 2024 జూన్ నుంచి జూన్, 2025 వరకు మధ్య జరిగిన ఈ అధ్యయనంలో డిజటలీకరణలో ముందు ఉన్న ఫిన్లాండ్లో అనుసరించిన విధానాలు, బ్రెజిల్ అనుసరిస్తున్న విధానాలు, భారత్లో అనుసరిస్తున్న విధానాలతో పోల్చారు ఫిన్లాండ్ లో 20 ఏళ్ల కిందట డిజటలైజేషన్ ప్రారంభించారు. భారత్ లో నాలుగేళ్ల కిందట ప్రారంభమైంది.

అధ్యయన వివరాలు : ఈ క్రమంలో భారత్ లో ఏపీతోపాటు కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాల్లోని డిజిటలైజేషన్ విధానం అమలుపై రీసెర్చి సంస్థ అధ్యయనం చేసింది. ఇందులో ఏపీలో అనుసరిస్తున్న విధానం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ, శిక్షణ



కార్యక్రమాలు, ప్రోత్సాహకాల చెల్లింపులు, డిజిటలైజేషన్ కోసం జరిగిన వ్యయం తీరును పరిశీలించింది. సంస అధ్యయనంలో ఏపి డిజిటలీకరణలో ముందు ఉన్నట్లు తేలిందన్నారు రాష్ట్రంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, పీహెచ్ సీలు, యూపీహెచ్సీలు, సెకండరీ కేర్ ఆసుపత్రులు, బోధనాసుపత్రుల (మొత్తం 1,900)కు కంప్యూటర్లను సమకూర్చింది' అని చక్రధరబాబు వివరించారు అభా నెంబరుతో ఉపయోగాలపై ప్రజల్లో అవగాహన వచ్చేందుకు కొంత సమయం పడుతుందని రాష్ట్ర సమన్వయ అధికారి బీవీరావు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం మేరకు ఆరోగ్య రంగంలో డిజిటలీకరణ వల్ల మంచి ప్రయోజనాలు కనిపిస్తాయన్నారు. రీసెర్చి డైరెక్టర్ ఉషా మంజూనాథ్, రీసెర్చి సంస్థ సలహాదారు విశ్రాంత ఐ.ఎ.ఎస్ డాక్టర్ సీఎస్ కేథర్, పరిశోధకులు డాక్టర్ ఆకాష్ వినయ్ శ్రీహరి, గౌతంతోపాటు జిల్లాల డీసీహెచ్లు, బోధనాసుపత్రుల సూపరింటెండెంట్లు, పలువురు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

# సినిమా

# గ్లామర్ విందు వడ్డిస్తున్న ప్రీతి ముకుందన్..



ప్రముఖ హీరోయిన్ ప్రీతి ముకుందన్ తాజాగా స్టన్నింగ్ లుక్‌లో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. బ్రౌన్ కలర్ మినీ షార్ట్ ఫ్రాక్ ధరించిన ఈమె.. తన అందాలతో హొయలు పోయింది. సూర్యుడి కిరణాలు తాకుతున్న వేళ తన అందాన్ని మరింత రెట్టింపు చేసుకుందని చెప్పవచ్చు. మిరుమెట్లు గొలిపే కాటుక కళ్ళతో అందరిని కట్టిప డేస్తోంది. ఇక తాజాగా ప్రీతి ముకుందన్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుండగా.. స్టన్నింగ్ లుక్కులో గ్లామర్ విందు వడ్డిస్తోంది అంటూ నేటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు.. మరి కొంతమంది ఈమె అందానికి ఫిదా అవుతూ లవ్, ఫైర్ ఏమోజీలను కామెంట్ రూపంలో షేర్ చేస్తున్నారు. మొత్తానికి అయితే అభిమానులను ఆకట్టుకుంటూ.. ఫాలోవర్స్‌ను పెంచుకుంటున్న ప్రీతి ముకుందన్.. తాజాగా షేర్ చేసిన ఫోటోలు మరింత మెప్పిస్తున్నాయి. ప్రీతి ముకుందన్ విషయానికి వస్తే.. ఈ ఏడాది మంచు విష్ణు ప్రెస్టేజియస్ మూవీగా వచ్చిన కన్నప్ప సినిమాలో హీరోయిన్గా నటించి, తన అందంతో నటనతో అందరిని ఆకర్షించింది. ముఖ్యంగా మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, కాజల్ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి అలరించిన విషయం తెలిసిందే. ఇందులో మంచు విష్ణ సరసన నటించిన ప్రీతి ముకుందన్ భారీ పాపులారిటీ అందుకుంది. దీంతో ఆమె గురించి తెలుసుకోవడానికి అభిమానులు కూడా ఆసక్తి కనబరిచారు. ఈమె ఎవరో కాదు తమిళ అమ్మాయి. తమిళనాడు రాష్ట్రంలోని తిరుచ్చిలో 2001 జూలై 30న జన్మించింది. ఈమె తల్లిదండ్రులు ఇద్దరూ కూడా డాక్టర్లే కావడం గమనార్హం. ఈమె మాత్రం బీటెక్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి తిరుచ్చి లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. ప్రీతి ముకుందన్ తెలుగు అమ్మాయి కానప్పటికీ తన కెరీర్ ను మాత్రం తెలుగులోనే మొదలు పెట్టింది. అలా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో శ్రీ విష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ సినిమా ద్వారా తన కెరీర్‌ను మొదలు పెట్టింది. అయితే ఈ సినిమాలో ఆయేషా ఖాన్ హైలెట్ అయిన రేంజ్ లో ప్రీతి ముకుందన్ కి గుర్తింపు లభించలేదు. తర్వాత యంగ్ హీరో కెవిన్ హీరోగా వచ్చిన స్టార్ అనే సినిమాలో కూడా నటించింది. ఈ రెండు చిత్రాలతో పోల్చుకుంటే కన్నప్ప సినిమా పెద్ద మూవీ మాత్రమే కాదు ఇందులో భారీతారాగణం కూడా భాగమైంది. పైగా పాన్ ఇం డియా లెవెల్లో విడుదల అవ్వడంతో ఈ సినిమాలో ఈమెకు మరింత క్రేజ్ లభించింది.

# స్టైల్.. స్టైల్‌రా... సూపర్ స్టైల్‌రా..!



మెగాస్టార్ చిరంజీవి హీరోగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మన శంకర్ వరప్రసాద్ గారు.. చిత్రం 2026 జనవరి 12న సంక్రాంతి కానుకగా విడుదలకు సిద్ధమవుతోంది. కుటుంబ ప్రేక్షకులను అలరించే సినిమాలు తీయడంలో అనిల్ రావిపూడికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. అందుకే ఈ కాంబినేషన్ ప్రకటించినప్పటి నుంచే ప్రేక్షకుల్లో.. భారీ ఆసక్తి ఏర్పడింది. ఇంతకుముందు అనిల్ రావిపూడి, వెంకటేష్‌తో ఎఫ్ 2, ఎఫ్ 3 లాంటి.. సూపర్ హిట్ సినిమాలు అందించారు. అలాగే బాలకృష్ణతో తీసిన 'భగవంత్ కేసరి' సినిమా సంక్రాంతికి మంచి విజయం సాధించింది. ఇప్పుడు అదే సంక్రాంతి సీజన్‌లో.. చిరంజీవితో సినిమా తీస్తుండటంతో అంచనాలు.. మరింత పెరిగాయి. ఈ సినిమాలో చిరంజీవిని చాలా స్టైలిష్‌గా..కొత్తగా చూపించబోతున్నానని అనిల్ రావిపూడి ఇప్పటికే పలుమార్లు..చెప్పిన విషయం తెలిసిందే. ఇక ఈ సినిమా నుంచి..ఇటీవల విడుదలైన చిరంజీవి స్టిల్స్ ఈ మాటలను నిజం చేస్తున్నాయి. ఈ ఫోటోల్లో చిరంజీవి చాలా యంగ్‌గా కనిపించడమే కాకుండా..ఆయనలో వింటేజ్ టచ్ కూడా కనిపిస్తోంది. ఆయన అభిమానులు సైతం.. ఇటీవలి కాలంలో చిరంజీవిని ఇంత అందంగా.. ఆకర్షణీయంగా చూపించిన సినిమా లేదు.. అని సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. ఈ స్టిల్స్ వైరల్ అవుతూ సినిమాపై హైప్‌ను మరింత పెంచుతున్నాయి. ఈ సినిమాకు మరో పెద్ద హైలైట్ వెంకటేష్ స్పెషల్ క్యామియో. ఇది కేవలం చిన్న అతిథి పాత్ర కాదని సమాచారం. దాదాపు 20 నిమిషాల పాటు వెంకటేష్ స్క్రీన్ ప్రెజెన్స్ ఉంటుందని తెలుస్తోంది. ఆయనతో.. ఒక పూర్తి పాట, పవర్‌ఫుల్ ఫైట్ సీన్, అలాగే చిరంజీవితో కలిసి ఎన్నో కామెడీ సన్నివేశాలు ఉంటాయని టాక్. చిరంజీవి, వెంకటేష్ ఇద్దరికీ కామెడీ టైమింగ్ అద్భుతంగా ఉండటంతో, వీరిద్దరి కాంబినేషన్ సీన్లు సినిమాకు పెద్ద ప్లస్‌గా నిలవనున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాలో చిరంజీవి, వెంకటేష్ కలిసి కనిపించే సాంగ్ హైలైట్‌గా నిలవనుంది.. ఇటీవల ఆ పాటకు సంబంధించిన షాడో గ్లింప్స్ విడుదల చేయగా, అది సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. ఈ పాటను న్యూ ఇయర్ స్పెషల్‌గా విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం.




# 'ఛాంపియన్' కూడా 'మగధీర' అంత హిట్ అవ్వాలి

స్వప్న సినిమాస్ అప్ కమింగ్ మూవీ 'ఛాంపియన్' ఆసక్తికరమైన ప్రమోషనల్ కంటెంట్‌తో ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణ లో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. మిక్కీ జే మేయర్ అందించిన పాటలు చార్ట్ బస్టర్ అయ్యాయి. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ చీఫ్ గెస్ట్ గా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ.. నన్ను ఈ వేడుకకు ఇన్వైట్ చేసిన టీమ్ అందరికీ థాంక్యూ. కో ఇన్సిడెంట్‌గా నేను పక్క స్టూడియోలోనే షూటింగ్ చేస్తున్నాను. ఎన్టీఆర్ కి మొదటి సినిమా స్టూడెంట్ నెంబర్ వన్, అల్లు అర్జున్ కి మొదటి సినిమా గంగోత్రి, మహేష్ గారికి రాజకుమారుడు, నాకు చిరుత.. మా అందరికీ మోస్ట్ కామన్ బ్యూటిఫుల్ పర్సన్ మా దత్తుకి, వైజయంతి మూవీస్‌కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. మేము ఎలా పెర్ఫాం చేస్తామో తెలియకుండానే మా అందరికీ మొదటి సినిమా ఇచ్చి ఇంత అద్భుతమైన ప్రయాణాన్ని ఇచ్చినందుకు దత్తుగారికి థాంక్యూ సో మచ్. రోషన్ కూడా ఇవాళ ఛాంపియన్ తో వస్తున్నాడు. తనకి వైజయంతి మూవీస్ లో అద్భుతమైన సక్సెస్ రావాలని కోరుకుంటున్నాను. వైజయంతి పేరు ఉంటే చాలు బ్లాక్ బస్టర్ సక్సెస్ లు వస్తాయి, రోషన్ నాకు చిన్నప్పటి నుంచి బాగా తెలుసు. ఇందులో తన పోస్టర్ చూస్తుంటే ఒక హాలీవుడ్ యూరోపియన్ యాక్షన్ హీరో లాగా ఉన్నాడు. చాలా అందంగా ఉన్నాడు. చాలా మంచి మనసున్న మా అన్నయ్య శ్రీకాంత్, ఊహగారు. రోషన్ కి వాళ్ళ అందమే వచ్చింది. నా రెండో సినిమా మగధీర ఎంత పెద్ద హిట్ అయిందో ఛాంపియన్ అంత పెద్ద హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ సినిమాకి పెర్ఫార్మ్ చేయాలంటే చాలా మెచ్యూరిటీ కావాలి. ఈ సినిమా కోసం రెండేళ్లు అలాంటి ప్రీ ప్రొడక్షన్ జరిగింది. మేము కూడా కొన్ని సినిమాలు కి మూడు నాలుగు సంవత్సరాలు ఒకే ప్రాజెక్ట్ మీద ఉన్నాం. సినిమా ఎంత అద్భుతంగా వచ్చిందనేది ముఖ్యం. అశ్విని దత్ గారు ఎంత పాషన్ గా ఉంటారో స్వప్న ప్రియాంక కూడా అంతే పాషన్ తో వర్క్ చేస్తారు. అలాంటి ప్రొడ్యూసర్స్ దొరికినప్పుడు ప్రతి నటుడు డైరెక్టర్ చాలా లక్కీ. వాళ్ళు చాలా మంచి డైరెక్టర్స్ ని యాక్టర్స్ ని పరిచయం చేశారు. అలాగే నాగ్ అశ్విన్ గారితో ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ ఇచ్చారు. స్వప్న ప్రియాంక మళ్లీ నాకు అవకాశం ఇస్తే వాళ్ళ బ్యానర్లో చేయాలని అనుకుంటున్నాను.నా స్వార్థం ఏంటంటే ఇంత పాషన్ ఉన్న మనుషులతో పని చేస్తే మనం హాయిగా షూటింగ్ కి వెళ్లి రావచ్చు. ప్రదీప్ గారు తన షార్ట్ ఫిలిం తో నేషనల్ అవార్డు గెలుచుకున్నారు. ఇందులో చూపించిన విజువల్స్ చాలా అద్భుతంగా ఉన్నాయి. కంటెంట్ చూస్తుంటే ఒక క్లాసిక్ లాగా అనిపిస్తుంది. ఒక లగాన్ సినిమా యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో తీస్తే ఎలా ఉంటుందో అలా అనిపిస్తుంది. రోషన్ చాలా అట్రాక్టివ్ గా కనిపిస్తున్నాడు. ప్రదీప్ గారు తన యాక్టర్స్ ని చాలా చక్కగా మౌల్డ్ చేశారు. ఈ సినిమా కోసం టీమ్ అందరు పెట్టిన హార్డ్ వర్క్ డిసెంబర్ 25న రిజల్ట్ ఇస్తుందని గట్టిగా నమ్ముతున్నాను. తోట గారు, పీటర్ మాస్టర్, మిక్కీ జే మేయర్ ఇలాంటి లెజెండ్స్ ఈ సినిమాకి పనిచేశారు. చాలా రేర్ గా ఇలాంటి కాంబినేషన్స్ వస్తాయి.

# సమంత మా ఇంటి బంగారం

సౌత్ స్టార్ హీరోయిన్ సమంత ఒకప్పుడు తెలుగు స్టార్ హీరోలు అందరితో వరుస సినిమాలు చేసింది. ఐతే బాలీవుడ్‌లో వెబ్ సీరీస్‌లు చేయడం మొదలు పెట్టాక ఆమె తెలుగులో సినిమాలు గ్యాప్ ఇచ్చింది. తన సొంత ప్రొడక్షన్ ట్రాలాలా మూవీస్ బ్యానర్‌లో శుభం సినిమా చేసింది. ఆ సినిమాలో గెస్ట్ రోల్‌లో ఆమె ఇంప్రెస్ చేసింది. ఐతే తన రెండో ప్రొడక్షన్‌గా సమంత మా ఇంటి బంగారం సినిమా మొదలు పెట్టింది. ఐతే ఆ సినిమా ఎక్కడివరకు వచ్చిందో తెలియట్లేదు. రీసెంట్‌గానే సమంత రాజ్ నిడమోరుతో జీవితాన్ని పంచుకుంది. సో ఎలా లేదన్నా పెళ్లైన ఏడాది పాటు సినిమాల మీద అంత ఫోకస్ చేసే ఛాన్స్ ఉండదు. సమంత మా ఇంటి బంగారంలో ఆమె లీడ్ రోల్ అంతేకాదు తన ప్రొడక్షన్ లో వస్తున్న రెండో సినిమా కాబట్టి ఎక్స్ పెక్టేషన్స్ ఉంటాయి. కానీ సమంత దాన్ని ఇప్పుడప్పుడే పూర్తి చేసేలా లేదు. మరోపక్క ఆమె సౌత్ సినిమాలు ముఖ్యంగా తెలుగు సినిమాల మీద అంత ఆసక్తి చూపించట్లేదు. బాలీవుడ్ లోనే వెబ్ సీరీస్ లు, సినిమాలు చేసి కెరీర్ అక్కడే కొనసాగించాలనే ప్లానింగ్ లో ఉంది. ఐతే తెలుగు ఆడియన్స్ సమంతకు చాలా ఇష్టం. వారి కోసమే ఆమె శుభం సినిమాను ఇక్కడ చేశారు. మా ఇంటి బంగారం కూడా కాస్త లేట్ అయినా కచ్చితంగా చేస్తారన్న టాక్ వినిపిస్తుంది. ఐతే కెరీర్ పై సమంత నెక్స్ట్ స్టెప్ ఏంటన్నది ఇంకా క్లారిటీ రాలేదు. సమంత హిందీ సీరీస్ లతో సరిపెడుతుందా.. తెలుగులో ఇప్పటివరకు కొన్ని ఛాన్స్ లు వచ్చినా ఆమె కాదన్నదని తెలుస్తుంది. ఐతే రాజ్‌తో పెళ్లి తర్వాత సమంత మళ్లీ తెలుగులో సినిమాలు కొనసాగిస్తుందా లేదా హిందీలోనే సీరీస్‌లతో సరిపెడుతుందా అన్నది తెలియాల్సి ఉంది. మా ఇంటి బంగారం మాత్రమే కాదు సమంత బ్యానర్ నుంచి వరుస సినిమాలు ప్లానింగ్‌లో ఉండట. సో త్వరలోనే ఆమె ఫ్యాన్స్‌కి ఒక సర్ ప్రైజ్ ఇస్తుందని



అంటున్నారు. హీరోయిన్‌గా, నిర్మాతగా సమంత రెండు బాధ్యత లను సక్రమంగా నిర్వహించాలని చూస్తున్నారు. తెలుగులో ఆమె చేస్తానంటే చాలు కానీ వరుస సినిమా ఆఫర్లు వస్తాయి. మరోపక్క నిర్మాతగా తన భర్త రాజ్‌తో కలిసి సమంత పెద్ద ప్లానింగ్ తోనే ఉందని తెలుస్తుంది. సౌత్‌లో హ్యూజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సమంత ఇలా సినిమాలకు ఎక్కువ గ్యాప్ ఇవ్వడం ఆమె ఫ్యాన్స్‌ని హర్ట్ చేస్తుంది.



# ఉదయ్ భాస్కర్ కొత్త దశ


తెలుగు సినీ పరిశ్రమలో సహజ నటనకు, భావోద్వేగ ప్రదర్శనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు ఉదయ్ భాస్కర్ మరోసారి ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం '2nd Innings' షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. సుమారు పదహారు సంవత్సరాల నటనా అనుభవం కలిగిన ఉదయ్ భాస్కర్, పాత్రలోకి పూర్తిగా లీనమయ్యే నటుడిగా పరిశ్రమలో గుర్తింపు పొందారు. రంగస్థలం నుంచి ప్రారంభమైన ఆయన ప్రయాణం, టెలివిజన్ మరియు సినిమాల వరకు విస్తరించి, ప్రతి దశలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుంది. సహజమైన హావభావాలు, కళ్లతోనే భావాలను పలికించే నటన ఆయన ప్రధాన బలంగా చెప్పుకోవచ్చు. ఉదయ్ భాస్కర్ నటనలో అతి ఆర్భాటం ఉండదు. పాత్ర అవసరమైతే మౌనంతోనే ప్రేక్షకుడిని కట్టిపడేసే శైలి ఆయనది. అదే కారణంగా ఆయన చేసిన పాత్రలు ప్రేక్షకుల మనసుల్లో ఎక్కువకాలం నిలిచిపోతాయి. ప్రతి పాత్రను గౌరవంతో, బాధ్యతతో స్వీకరించి, దానికి పూర్తి న్యాయం చేయాలనే తపన ఆయన నటనలో స్పష్టంగా కనిపిస్తుంది. '2nd Innings' చిత్రంలో ఉదయ్ భాస్కర్ ప్రదర్శన గురించి చిత్ర బృందం ప్రత్యేకంగా ప్రశంసలు కురిపిస్తోంది. భావోద్వేగాలకు ప్రధాన ప్రాధాన్యం ఉన్న ఈ సినిమాలో, ఆయన నటన సినిమాకే ప్రధాన బలంగా నిలుస్తుందని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో ఆయన ప్రదర్శన ప్రేక్షకులను గట్టిగా కదిలించే స్థాయిలో ఉంటుందని, ఉదయ్ భాస్కర్ కెరీర్‌లో ఇది ఒక కీలక మైలురాయిగా నిలవవచ్చని అంచనాలు వినిపిస్తున్నాయి. సహనటిగా నక్షత్రతో ఆయన నటించిన సన్నివేశాలు సహజంగా, నిజాయితీగా వచ్చాయని, ఇద్దరి మధ్య కనిపించే భావోద్వేగ అనుసంధానం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చిత్ర బృందం పేర్కొంది.

# సల్లూభాయ్ ఛాన్స్ ఎవరికి ఇస్తాడో?

బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా సాజిద్ నడియావాలా దర్శకత్వంలో కిక్2 కి సన్నాహాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. తొలి భాగం కిక్ భారీ విజయం సాధించడంతో రెండో భాగం కిక్ ను సాజిద్ మరింత ప్రతిష్టాత్మ కంగా భావిస్తున్నాడు. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా ముగింపు దశకు చేరుకున్నాయి. సల్మాన్ తాజా సినిమా నుంచి రిలీవ్ అవ్వగానే పట్టాలెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు. అయితే ఇందులో హీరోయిన్ ఎంపికన్నది ఆసక్తికరంగా మారింది. మొదటి భాగంలో జాక్వెలిన్ పెర్నాండేజ్ నటించింది. కానీ రెండవ భాగానికి ఆమెని తప్పించి కొత్త నాయిక ను తీసుకునే పనిలో ఉన్నారు. సల్మాన్ ఖాన్ తప్పించుకున్నాడు: దీనిలో భాగంగా పలువురి భామల్ని పరిశీలించి చివరిగా ఇద్దరు లైన్‌లో పెట్టారు. వాళ్లిద్దరిలో ఒకర్ని తీసుకుంటారు. దీంతో ఆ భామలిద్దరి మధ్య పోటీ నెలకొంది. కృతిసనన్, శ్రద్ధాకపూర్‌లలో ఎవరో ఒకర్ని తీసుకోవాలని సాజిద్ భావిస్తున్నాడుట.

ఈ విషయం సల్మాన్ ఖాన్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఎవరి పేరును సజెస్ట్ చేయలేదట. తన ఇష్ట ప్రకారమే ఎంపిక చేయమని ఆబాధ్యత డైరెక్టర్ మీదనే పెట్టేసాడట. దీంతో హీరోయిన్ ఎంపిక విషయంలో సాజిద్ కిందా మీదా అవుతున్నాడు. తాను రాసిన పాత్రకు ఇద్దరు పర్ఫెక్ట్ గా సూటవుతున్నారని...ఎవర్ని ఎంపిక చేయాలో? తాను కూడా ఒకటి పదిసార్లు పునరాచన చేస్తున్నాడట. మరి ఆ ఛాన్స్ ఎవరు అందుకుంటారో చూడాలి. కానీ కృతిసనన్, శ్రద్ధా కపూర్ ఎవరికి వారు అవకాశం కోసం వ్యక్తిగత ప్రయత్నాలు చేస్తున్నారట. రెగ్యులర్ గా దర్శక, నిర్మాతలకు టచ్ లోకి వెళ్లడం.. సల్మాన్ ఖాన్ తో ఫోన్ కాంటాక్ట్ లో ఉండటం వంటివి చేస్తున్నారట. మరి లాబియింగ్ అన్నది ఎవరికి వర్కౌట్ అవుతుందో చూడాలి. ప్రస్తుతం ఈ భామలిద్దరు బాలీవుడ్ లో బిజీ నాయికలే. స్టోరీల విషయంలో ఆచితూచి అడుగులు వేసే భామలే. ఫైనల్ అయ్యేది ఎవరు? కథల విషయంలో సెలక్టివ్ గా ఉంటారు. కృతిసనన్ ని తనలో ఆ క్వాలిటీనే జాతీయ ఉత్తమ నటిగా నిలబెట్టింది. పెర్ఫార్మర్ గా మంచి పేరుంది. శ్రద్ధా కపూర్ కి మాత్రం కమర్షియల్ నాయికగా గుర్తింపు ఉంది. బాక్సాఫీస్ వద్ద సోలోగా రాణించగల సత్తా ఉన్న నటి. %-%స్త్రీ %-, -%స్త్రీ 2%-% లాంటి వందల కోట్ల వసూళ్లు చిత్రాలు ఆమె ఖాతాలో ఉన్నాయి. ఈ కమర్షియల్ సక్సెస్ లు అన్నీ శ్రద్ధాకపూర్ కి కలిసొచ్చేవి. %-% కిక్ 2%-% కాన్సెప్ట్ కూడా అంతే కమర్షియల్ గా ఉంటుంది.





PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044